జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP  సంపుటి : 1  సంచిక: 115  గురువారం 18 సెప్టెంబరు - 2025  పేజీలు : 8  వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో..

## HYD సంస్థానం

## భారత్‌లో విలీనం: మోదీ



సెప్టెంబర్ 17(సందేశం టైమ్స్): మధ్యప్రదేశ్ ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17 చారిత్రాత్మకమైన రోజు అంటూ హైదరాబాద్ విమోచన గురించి ప్రస్తావించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలతో హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ లో విలీనం చేశారని అన్నారు. దీనికి గుర్తుగానే హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారన్నారు.

# విద్యాశాఖ సమూల ప్రక్షాళన..

## "ఒకటి నుంచి 12 తరగతుల వరకు సమూల మార్పులు

## సీఎం రేవంత్ కీలక నిర్ణయం..

హైదరాబాద్:సెప్టెంబర్ 17(సందేశం టైమ్స్): విద్యా విధానంలో సమూల మార్పులు, ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం రేవంత్ తెలిపారు. నూతన పాలసీ వల్ల విద్యా విధానంలో మార్పులతోపాటు పేదరిక నిర్మూలన జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఇవాళ(బుధవారం) తెలంగాణ నూతన విద్యా విధానంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. గతంలో తెలంగాణ విద్యలో ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు కీలక పాత్ర పోషించాయని గుర్తు చేశారు.విద్యలో ప్రభుత్వ పాత్ర తగ్గిపోతుంది..

రాష్ట్రంలో ఓపెన్ మార్కెట్ కారణంగా అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగడం లేదని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ప్రతి సంవత్సరం 1.10 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణులు అవుతున్నారని తెలిపారు.



మిగతా 2లో...

# ఫ్యూచర్ సిటీ అంటూ డ్రామాలు..


## సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్,సెప్టెంబర్ 17(సందేశం టైమ్స్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఈరోజు (బుధవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సుందరయ్య విజ్ఞాన వేదికలో విద్యార్థులు రౌండ్ టేబుల్ పెట్టుకుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. సర్కార్ నడపడం లేదు సర్కస్ నడుపుతున్నారని వ్యాఖ్యలు చేశారు. మంత్రులు ఒక మాట.. ముఖ్యమంత్రి మరొక మాట అంటూ ఎద్దేవా చేశారు. సృజన్ రెడ్డికి సింగరేణిలో 300 కోట్ల టెండర్లు ఇచ్చారని.. గుత్తా అమిత్ రెడ్డికి కాంట్రాక్టర్లు ఇచ్చారని ఆరోపించారు. ఫీజ్ రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ కి డబ్బులు ఉండవని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా కొత్త పార్టీ పెట్టుకోవచ్చన్నారు. కేసీఆర్ చేసిన పనులను చెప్పలేకపోయాం కాబట్టే ఓడిపోయామని వెల్లడించారు.

మిగతా 2లో...

# డీఎస్సీ అక్రమాలపై హైకోర్టులో విచారణ



హైదరాబాద్:సెప్టెంబర్ 17(సందేశం టైమ్స్): డీఎస్సీ- 2024 టీచర్ నియామకాల్లో స్పోర్ట్స్ కోటా లో జరిగిన అక్రమాలపై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. స్పోర్ట్స్ కోటా కింద జరిగిన నియామకాల్లో నిబంధనల ఉల్లంఘన, అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్ తరఫున వాదనలు వినిపించారు.రీక్రూట్‌మెంట్‌పై రీవెరిఫికేషన్ చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ, రీ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయకుండా అర్హులైన అభ్యర్థులను స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు మానసిక క్షోభకు గురి చేస్తున్నారంటూ పేర్కొన్నారు. ఈ రీవెరిఫికేషన్ ప్రక్రియ ఆలస్యం కావడానికి స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు బాధ్యత వహించాల్సిందిగా పిటిషనర్ తరఫున న్యాయవాది వాదించారు.

మిగతా 2లో...

# అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా ప్రజాపాలన: పొన్నం ప్రభాకర్

సిద్దిపేట, సెప్టెంబర్ 17(సందేశం టైమ్స్) జిల్లాలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాట, తెలంగాణ అమరవీరులకు జోహార్లు.. జై తెలంగాణ అంటూ మంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. బైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి వస్తున్నట్లు తెలిపారు. 1948 ఆగస్టు 27న వందలాది మంది అసువులు బాసిన అమరులకు నివాళులర్పించారు మంత్రి. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. తెలంగాణ ఉద్యమంలో నీళ్ళు, నిధులు, నియామకాలు ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వారి ఆశయాలు ముందుకు తీసుకుపోతోందని చెప్పుకొచ్చారు. తెలంగాణ సాధన కోసం సకలజనులు పోరాడారని గుర్తుచేశారు.



మిగతా 2లో...

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

# కొత్త రాజకీయ పార్టీ



హైదరాబాద్:సెప్టెంబర్ 17(సందేశం టైమ్స్): తెలంగాణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొత్త రాజకీయ పార్టీని పెట్టారు. తన పార్టీకి 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' అనే పేరు ప్రకటించారు. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కొత్త రాజకీయ పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు. తీన్మార్ మల్లన్న పార్టీ జెండాను రెండు రంగులతో ప్రత్యేకంగా రూపొందించారు. జెండాపై 'ఆత్మగౌరవం, అధికారం, వాటా' అనే నినాదాన్ని కూడా ముద్రించారు.

## గ్రూప్-1 వివాదం మరో మలుపు..

## డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించిన TGPSC



హైదరాబాద్:సెప్టెంబర్ 17(సందేశం టైమ్స్): తెలంగాణలో గ్రూప్-1 రాష్ట్రస్థాయి ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షల ప్రక్రియ కీలక మలుపు తిరిగింది. హైకోర్టు సింగిల్ బెంచ్ జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు సెప్టెంబర్ 9, 2025న ఇచ్చిన తీర్పులో గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

మిగతా 2లో...



# హైదరాబాద్‌లో మాన్సూన్ సర్వీసులకు బ్రేక్..

హైదరాబాద్,సెప్టెంబర్ 17(సందేశం టైమ్స్): హైడ్రాకు డిజాస్టర్ టీం భారీ షాక్ ఇచ్చింది. ఈరోజు (బుధవారం) ఉదయం హైడ్రా కార్యాలయం ముందు హైడ్రా డీఆర్ఎఫ్ బృందాలు మెరుపు ధర్నాకు దిగాయి. జీతాలు తగ్గించారంటూ హైడ్రా తీరుకు నిరసనగా డీఆర్ఎఫ్ బృందాలు ధర్నా చేపట్టాయి. జీతంలో ఐదు వేలు కట్ చేశారని ఆందోళనకు దిగారు. రాత్రి పగలు అన్ని పనులు చేయించుకుని ఇలా చేయడంపై డీఆర్ఎఫ్ టీమ్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

మిగతా 2లో...

# విద్యాశాఖ సమూల ప్రక్షాళన..

వారిలో 15 శాతం మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారని పేర్కొన్నారు. విద్యలో ప్రభుత్వ పాత్ర తగ్గిపోతుందని అసహనం వ్యక్తం చేశారు. విద్యా శాఖకు రూ.21 వేల కోట్లు కేటాయిస్తే.. అందులో 98 శాతం జీతాలకే ఖర్చు అవుతుందని వ్యాఖ్యానించారు.

పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం..

పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గమని రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకురావడమే తన ధ్యేయమని నొక్కిచెప్పారు. అందుకు కావాల్సిన సలహాలు, సూచనలు ఇవ్వాలని అధికారులను కోరారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ కొత్త విద్యా విధానం ఉండాలని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం అధికారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని సూచించారు.

స్కూల్ ఎడ్యుకేషన్‌లో లోపాలు ఉన్నాయి..

స్కూల్ ఎడ్యుకేషన్‌లో లోపాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి తెలిపారు. 11 వేల ప్రైవేట్ స్కూల్స్‌లో 34 లక్షల మంది విద్యార్థులు చదివితే.. 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులు మాత్రమే చదువుకుంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్య కోసం తీసుకునే రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరినట్లు చెప్పారు. 1 నుంచి 12 తరగతుల వరకు సమూల మార్పులు రావాలని ఆయన సూచించారు. విద్య విషయంలో సమాజానికి మేలు జరుగుతుందంటే.. రాజకీయంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకోవడానికైనా తాను సిద్ధమని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఫ్యూచర్ సిటీ అంటూ డ్రామాలు..

నాపై కోపం సిరిసిల్లపై చూపిస్తున్నారు..

రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి బతుకమ్మ చీరలు ఇచ్చామని గుర్తు చేశారు. కేటీఆర్‌పైన కోపం సిరిసిల్లపైన చూపిస్తున్నారని మండిపడ్డారు. ముంబై పోలీస్‌లు వచ్చి డ్రగ్స్ పట్టుకుంటే తెలంగాణ పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రతి పక్షంలో రేవంత్ నోటికి వచ్చినట్టు మాట్లాడారని.. ఇప్పుడు అధికారంలో వచ్చినాక తెలిసిందన్నారు. పది నియోజకవర్గాల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలతో అక్కడి స్థానిక కాంగ్రెస్ నేతలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పార్టీ మారిన వారితో రాజీనామా చేయించి ఎన్నిలకు పోవాలని సవాల్ విసిరారు. బీసీ బిల్లుతో బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ అంటూ మండిపడ్డారు.

ఫ్యూచర్ సిటీ అంటూ డ్రామాలు

ఆర్ఆర్ఆర్‌లో సౌత్ సైడ్ అలైన్‌మెంట్ మార్చారని.. సీఎం రేవంత్ బంధువులు 2,500 ఎకరాల భూములు కొన్నారన్నారు. అలైన్ మెంట్ మార్చితే ఆర్ఆర్ఆర్‌కు డబ్బులు ఇవ్వమని కేంద్రం చెప్పిందని గుర్తుచేశారు. సౌత్ సైడ్ ఆర్ఆర్ఆర్ తామే కడతాం అని రేవంత్ కేంద్రానికి చెప్పారని.. సౌత్ సైడ్ ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చడం వల్ల మిగతా ప్రాంతాల్లో కూడా అలైన్‌మెంట్ మార్చే పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి బంధువుల భూములు రేట్లు పెంచేందుకు ఆర్ఆర్ఆర్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ అంటూ రేవంత్ రెడ్డి, వారి బంధువుల డ్రామాలు ఆడుతున్నారంటూ మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

కుడితిలో పడ్డ ఎలుకల్లా వారి పరిస్థితి..

పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకలా ఉందంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. ఏ పార్టీలో ఉన్నామో చెప్పుకోలేనీ దుస్థితిలో ఉన్నారన్నారు. ఆర్ఆర్ఆర్‌లో రేవంత్ రెడ్డి పెద్ద అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. 'త్వరలో ప్రెస్ మీట్ పెడతా. ఫోర్త్ సిటీ లేదు ఏం లేదు. మొత్తం వసూళ్లే. ప్రజల అందరికీ త్వరలోనే అర్థం అవుతుంది' అని మాజీ మంత్రి అన్నారు.

తీన్మార్ మల్లన్న పార్టీపై మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చన్నారు. ప్రజలు ఎవరిని ఆదరిస్తే వారికి అధికారం దక్కుతుందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ కు వస్తున్నారా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను విమర్శించిన రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి పాలన నడుపుతున్నారని ఆరోపించారు. ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వక కాలేజీలు బంద్, ఆరోగ్యశ్రీ రాక హాస్పిటల్ సేవలు బంద్, యూరియా లేక వ్యవసాయం బంద్ అంటూ వ్యాఖ్యలు చేశారు.

బుల్డోజర్ గుర్తు పెట్టుకోండి..

'మా హయాంలో గ్రూప్1పేపర్ లీక్ అయిందని తెలిస్తే పరీక్ష రద్దు చేశాం. నీ హయాంలో అవకతవకలు జరిగితే ఎందుకు రద్దు చేయవు ఎవరిది నియంత పాలన. రేవంత్ రెడ్డి పాలనలో కుటుంబ పాలన లేదంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సృజన్ రెడ్డి నవ్వుతారు. రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డికి మరో రెండు కాంట్రాక్టులు ఇచ్చారు. రేవంత్ రెడ్డి పని దోచుకోవడం డిల్లీకి ముటలు పంపడం' అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 3 సర్వేలు చేయించిందన్నారు. మూడ సర్వేల్లోనూ బీఆర్ఎస్ గెలుస్తుందని రిపోర్ట్ వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ చేయి గుర్తు తీసేసి.. బుల్డోజర్ గుర్తు పెట్టుకోవాలని కేటీఆర్ హితవుపలికారు.

# అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా ప్రజాపాలన: పొన్నం ప్రభాకర్

2023 డిసెంబర్ 7న అందరి ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని..ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణాలు దాటాయన్నారు. 'ఆరోగ్య శ్రీ 5 నుంచి 10 లక్షలకు పెంచుకున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డులు అందించాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ద్వారా సున్నా వడ్డీ ద్వారా మహిళ పథకాలు అమలు చేస్తున్నాం. ప్రతి పౌరుడు సన్న బియ్యం తినాలని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా 23 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ చేశాం. సన్న వడ్లకి 500 బోనస్ ఇస్తున్నాం. 10 సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం ఎదురు చూశారు.. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. వెన్యూ ప్రక్షాళన చేస్తూ భూ భారతి తీసుకొచ్చాం. భూగ్రామ పరిపాలన అధికారులను నియమించాం. తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా పాడుకుంటున్నాం. చరిత్రలో నిలిచే విధంగా పెండింగ్‌లో ఉన్న అమరవీరుల స్థూపాన్ని పూర్తి చేస్తాం.. చాకలి ఐలమ్మ, తొలి తరం, మలితరం ఉద్యమకారులను గుర్తు చేసుకుంటున్నాం. తెలంగాణ కవులను కళాకారులను గౌరవించుకుంటున్నాం' అని మంత్రి వెల్లడించారు.

# గ్రూప్-1 వివాదం మరో మలుపు..
# డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించిన TGPSC

ఈ తీర్పు పరీక్షా ప్రక్రియలో అనేక సమస్యలను ఎత్తి చూపింది. దీంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. డివిజన్ బెంచ్‌లో సవాల్..సింగిల్ బెంచ్ తీర్పును సీరియస్‌గా తీసుకుంది. ఈ తీర్పు పరీక్షా ప్రక్రియను మరింత ఆలస్యం చేస్తుందని, అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని వాదిస్తోంది. దీంతో, ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ దాఖలు చేసింది. ఈ అప్పీల్లో బోర్డు తమ వాదనలను బలంగా వినిపించే అవకాశం ఉంది. పరీక్షా ప్రక్రియలో పారదర్శకత, న్యాయబద్ధతను కాపాడేందుకు తాము అన్ని చర్యలు తీసుకున్నామని అభ్యర్థుల పరిస్థితి..ఈ చట్టపరమైన పోరాటం గ్రూప్-1 అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తోంది. రీ వాల్యుయేషన్ లేదా రీ-ఎగ్జామ్ నిర్ణయం వారి భవిష్యత్తుపై ప్రభావం చూపవచ్చు. డివిజన్ బెంచ్ తీర్పు ఈ వివాదానికి ముగింపు పలుకుతుందని అభ్యర్థులు ఆశిస్తున్నారు. డివిజన్ బెంచ్ తీర్పు గ్రూప్-1 పరీక్షా ప్రక్రియ భవిష్యత్తును నిర్ణయిం చనుంది. వాదనలను కోర్టు ఎలా పరిగణి స్తుంది. అభ్యర్థులకు న్యాయం జరుగుతుందా, లేదా? అనేది కీలకంగా మారింది.

# డీఎస్సీ అక్రమాలపై హైకోర్టులో విచారణ

అయితే, ప్రభుత్వ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. స్పోర్ట్స్ అథారిటీ అవసరమైన రీవెరిఫికేషన్ లిస్టులు ఇవ్వకపోవడం వల్లే ఈ ఆలస్యం జరిగిందని వివరించారు. స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన అభ్యర్థుల రీవెరిఫికేషన్ లిస్టును ఇవ్వాలని పలుమార్లు స్పోర్ట్స్ అథారిటీకి లేఖలు రాసినట్లు స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ తరఫు న్యాయవాది కోర్టులో ఆధారాలను సమర్పించారు. అవసరమైన లిస్టు రాకుండా ఈ ప్రక్రియను కొనసాగించలేమని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో స్పోర్ట్స్ అథారిటీ అధికారులే బాధ్యులని పేర్కొంటూ, హైకోర్టు వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. నియామక ప్రక్రియలో జాప్యం జరుగుతున్న కారణంగా అర్హత ఉన్న అభ్యర్థులు నష్టపోతున్నారని కోర్టు అభిప్రాయపడింది. వాదనలు విన్న న్యాయమూర్తి కేసు తదుపరి విచారణను అక్టోబర్ 15, 2025కి వాయిదా వేశారు.

# హైదరాబాద్‌లో మాన్సూన్ సర్వీసులకు బ్రేక్..

డిజాస్టర్ టీం విధులు బహిష్కరించడంతో మాన్సూన్ సర్వీసులపై తీవ్ర ప్రభావం పడుతోంది. గతంలో జీహెచ్ఎంసీ అండర్లో ఈవీడీఎంలో డీఆర్ఎఫ్ సిబ్బంది పనిచేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హైడ్రాలో డీఆర్ఎఫ్‌లో దాదాపు 1100 మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలపై అందరికీ ఒకేలా అందేలారాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకువచ్చింది. ఈ జీవో కారణంగా 5000 రూపాయలు జీతం తగ్గిందంటూ డీఆర్ఎఫ్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో సగానికి పైగా సిబ్బందికి ఈనెల 5000 రూపాయలు జీతం తగ్గిందంటూ హైడ్రా కార్యాలయం ముందు డీఆర్ఎఫ్ బృందాలు ఆందోళనకు దిగాయి. వీరి ధర్నాపై హైడ్రా ఏ విధంగా స్పందిస్తుందో అనేది తెలియాల్సి ఉంది.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
# కొత్త రాజకీయ పార్టీ

కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్సీ అయిన తీన్మార్ మల్లన్న ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. బీసీ కులగణన సర్వేపై అనుచిత వ్యాఖ్యలు, పార్టీ విధానాలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడినట్లు కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. దీంతో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఈ ఏడాది ఫిబ్రవరి 5న ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. అయితే మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో మే 1న కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన్ని సస్పెండ్ చేశారు. ఈ మేరకు బీసీ భావజాలాన్ని ప్రజల్లోకి మల్లన్న బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రకటించారు. అయితే ఈ పార్టీ తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి రోల్ పోషిస్తుందో వేచి చూడాల్సిందే.

## విద్యార్థులకు ట్రాక్ సూట్ మరియు షూ పంపిణీ-
## ఎన్.శంకర్,మండల విద్యాధికారి,సదాశివపేట మండలం,





సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 17 సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో బుధవారం రోజున ప్రాథమిక పాఠశాల మాలపహాడ్ లో విద్యార్థులకు ఎం.రవీందర్ రెడ్డి అండ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ తరఫున ట్రాక్ సూట్ మరియు షూ పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోపరుచుకొని విద్యార్థులు కష్టపడి చదివి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యురాలు సుమలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా తమ జీవితంలో ఇతరులకు సహాయం చేసే అవకాశం కలిగించాలని ఆ భగవంతుని ప్రార్థించాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండేందుకు తమ ట్రస్ట్ సహాయం చేస్తుందని తెలియజేశారు.

మన సదాశిపేట మండలంలో ఎన్నో పాఠశాలకు డ్యూయల్ డెస్క్, సివిల్ వర్క్స్, వాటర్ ప్లాంట్స్ మొదలగు అవసరాలను తమ ట్రస్ట్ ద్వారా అందించామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం మహేష్, ఉపాధ్యాయులువిజయరావుష్, అక్బర్, సిఆర్పిలు మల్లేశం, రాజేశ్వర్,విద్యార్థుల తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల చొప్పున
## నష్టపరిహారం చెల్లించాలని బి కే యం యుజిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం గంగమ్మ




సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 17 సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలోగత నెలరోజుల నుండి నిరంతరం కురుస్తున్న అకాల వర్షాలకు పంటలన్నీ పూర్తిగా దెబ్బతిని మునిగిపోయాయని మునిగిపోయిన పంటలకు ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని బి కే ఎం యు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం గంగమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నెల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి పెసర మినుము. తోగాళ్లు వరి పంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు ఎన్నో కష్టాలుపడి పెట్టిన పెట్టుబడి అంత నీలపాలయ్యింది రైతులు బతకడం కష్టమైపోయింది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతు బాధల్ని తెలుసుకొని నష్టపైన రైతాంగానికి ఎకరాకు 30,000 వేల చొప్పున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని గంగమ్మ డిమాండ్ చేశారు ప్రభుత్వం స్పందించి అడుకొలేని.పక్షంలో రైతులకు చావేశరణ్యమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు . రైతు ఏడ్చిన రాష్ట్రం ఎద్దు ఏడ్చిన ఎవ్వం ఎప్పుడు బాగువడలేదని ఈ విషయాన్నిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రహించి నష్టపోయిన రైతాంగానికి వెంటనే రాష్ట్ర ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కె వినోద,పత్తి మల్లమ్మ ,కావేలి గూడ నాగమణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కోటికి ఒక్కడు ఈ కోడెల శివుడు

చనిపోయిన తర్వాత కొందరిని కీర్తి శేషులుగా పిలుస్తుంటాం. కానీ నిజంగా కీర్తిని వదిలిపోయే వారు కోటికొక్కరే ఉంటారు. ఆ కోవలోకే కోడెల శివప్రసాద్ వస్తారు. రూపాయి వైద్యుడిగా సేవలు అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న ఆయన, నందమూరి తారక రామారావు పిలుపుతో రాజకీయాలలోకి ప్రవేశించారు. గుంటూరు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం నుంచి 1983లో విజయం సాధించి, ఆ తర్వాత అయిదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రజల్లో బలమైన పట్టు, అపారమైన సేవాభావం ఆయన విజయానికి మూలం. ఆయన తీసుకున్న ప్రతి నిర్ణయం ప్రజల మేలుకోసమే. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ముఖ్యంగా గుంటూరు జిల్లాలో ఒక అజరామరమైన ముద్ర వేసిన నాయకుడు డాక్టర్ కోడెల.%1947 మే 2న గుంటూరు జిల్లాలోని నకరికల్లు మండలం, కండ్లగుంట గ్రామంలో కోడెల జన్మించారు. వైద్య విద్యను పూర్తి చేసి శస్త్ర చికిత్స నిపుణుడిగా రోగుల జీవితాల్లో వెలుగులు నింపారు. తెలుగుదేశం పార్టీ నాటి యువ బృందంలో ఉన్న కోడెల, ఎన్టీఆర్ హయాంలో 1987లో తొలిసారిగా హోంశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఒక వైద్యుడిగా మొదలైన ఆయన ప్రయాణం, తరువాత గొప్ప ప్రజానాయకుడిగా మలుపు తిరిగింది. ప్రజల సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి కోసం పోరాడిన ఆయన జ్ఞాపకాలు చిరస్మరణీయం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హోం, ఇరిగేషన్, పంచాయతీరాజ్, సివిల్ సప్లైస్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా అన్నగారు, చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో సమర్థంగా బాధ్యతలను నిర్వహించారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడు కోడెల. ఏ శాఖ మంత్రిగా పనిచేసినా ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగారు. రాజకీయాలలో ఉండడం కంటే, వైద్య వృత్తే తనకు ఇష్టమని ఆయన అనేవారు. అన్నగారి కల అయిన బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభించి, ఆసియాలోనే అత్యుత్తమ హాస్పిటల్‌గా తీర్చిదిద్దడంలో కోడెలది మరువలేని పాత్ర. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా అన్నగారి విగ్రహం సత్తెనపల్లి తారకరామసాగర్‌లో ఏర్పాటు చేశారు కోడెల. నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో నిర్వహించిన కార్యక్రమాలను జాతీయ స్థాయి దృష్టిని ఆకర్షించేంతగా కోడెల కష్టపడ్డారు.2014లో రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్ తొలి అసెంబ్లీకి కోడెల శివప్రసాద్ స్పీకర్‌గా నియమితులయ్యారు. నూతన రాష్ట్ర చరిత్రలో పార్లమెంటరీ ప్రమాణాలు కాపాడుతూ సభను సమర్థంగా నడిపారు. ప్రజా నాయకుడిగా, ప్రభావవంతమైన మంత్రిగా, స్పీకర్‌గా చిరస్మరణీయంగా నిలిచారు. ఆర్థిక స్వావలంబన కోసం మహిళలలో చైతన్యం నింపేలా తొమ్మిది నిర్దిష్ట లక్ష్యాలతో అమరావతిలో జాతీయ మహిళా పార్లమెంట్ సదస్సును కోడెల అద్భుతంగా నిర్వహించారు.దుర్మార్గమైన కుట్రలతో లొంగదీయాలనుకున్నవారి ప్రయత్నాలకు బెదరకుండా ఆయన దూరమవ్వడం పార్టీకి, ప్రజలకు పూడ్చలేని లోటు. జీవితమే పోరాటంగా గడిపిన నాయకుడు. నమ్మిన నాయకుని కోసం నమ్ముకున్న కార్యకర్తలను కాపాడటం కోసం తన మీద హత్యా ప్రయత్నం, అక్రమ కేసులు పెట్టినా ఎదుర్కొని, పల్నాడులో తెలుగుదేశం కార్యకర్తల గుండె ధైర్యంగా వ్యవహరించారు. రాజకీయాలలో వైరాలు, ప్రత్యర్థులు ఉండడం సహజం, కానీ శత్రువులుగా వ్యవహరించడం దురదృష్టకరం. ప్రజాస్వామ్యంలో అధికారపక్షం, ప్రతిపక్షం రెండూ నిర్మాణాత్మకమైన పాత్ర పోషించాలి. ప్రతిపక్షాలపై అధికారపక్షం జరిపే ప్రతీకార చర్యలు వేటగా, వేధింపులుగా మారి, ప్రాణాలు తీసేవరకు వెళ్లడం అత్యంత హేయం. పల్నాడు రాజకీయాలలో ఆయన సరళి ఏమైనా, సభాపతి స్థానంలో కోడెల హుందాగా వ్యవహరించి, ప్రతిపక్షానికి తగినన్ని అవకాశాలు ఇచ్చారు. కానీ ఆయనను నాటి ప్రతిపక్షం.. స్పీకర్‌గా చూడడానికి ఇష్టపడలేదు. తాము గట్టిగా ఎదుర్కొనవలసిన రాజకీయ శత్రువు అన్న తీరులోనే విపక్ష నేతలు వ్యవహరించి, స్పీకర్ స్థానానికి కూడా గౌరవం ఇవ్వలేదు. సభా కార్యక్రమాలను బహిష్కరించారు. ఎన్నికల్లో ఓడించి తీరాల్సిన నేతగా గురిపెట్టారు. 2019 ఎన్నికల సమయంలో కోడెలపై భౌతిక దాడికి దిగడంతో పాటు అధికారంలోకి వచ్చిన వెంటనే తమ ప్రథమ కర్తవ్యాలలో ఒకటిగా కోడెలపై వేట ప్రారంభించారు.ఫ్యాక్షన్ రాజకీయాలకు చరమగీతం పాడి, చంపడం కాదు... చదువుతో సమాజం బాగు చేయాలనుకుని రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేసిన ఆదర్శప్రాయుడు కోడెల. పల్నాడు ప్రాంత అభివృద్ధి, ప్రధానంగా గుంటూరు జిల్లా అభివృద్ధిపై ఆయన చెరగని ముద్ర వేశారు. సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాల అభివృద్ధిని ఆయన ఒక స్థాయికి తీసుకెళ్లారు. పేటలో ఏ మూలకు వెళ్లినా ఆయన చేసిన అభివృద్ధి జాడలు కనిపిస్తాయి. పేట ద్విశతాబ్ది ఉత్సవాలు 1997లో నిర్వహించినప్పుడు పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి, ప్రజల తాగునీటి కష్టాలకు చరమగీతం పాడారు. 200 పడకల ఆసుపత్రి, భువనచంద్ర టౌన్ హాల్, ఆర్‌యూబీ నిర్మాణం, ఫ్లైఓవర్, స్టేడియం, షాదీఖానా, ఎస్‌ఆర్‌కేటీ, బీసీ, శివసంజీవ కాలనీలు ఏర్పాటు, జేఎన్టీయూ విశ్వవిద్యాలయం, కేంద్రీయ విశ్వవిద్యాలయం, రోడ్ల విస్తరణ, సిమెంట్ రోడ్లు, ఎక్కడ చూసినా గుర్తొచ్చే ఏకైక పేరు కోడెల. అప్పట్లోనే 10 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత కూడా ఆయనదే. 2015లో పురపాలక సంఘం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పట్టణంలో మూడురోజుల పాటు ఉత్సవాలు నిర్వహించి రూ.500 కోట్ల మేర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పూర్తి చేశారు.ఒకప్పుడు దుర్భరమైన పరిస్థితులలో ఉన్న నరసరావుపేటకు శాశ్వతంగా విముక్తి కలిగించారు కోడెల శివప్రసాద్. నకరికల్లులో 267 ఎకరాల్లో ఏర్పాటు చేసిన రిజర్వాయర్‌తో నరసరావుపేట పట్టణానికి మరో 25 ఏళ్ల వరకూ తాగునీటి సమస్యలు లేకుండా చేశారు. శ్మశానవాటికలను నందన వనాలుగా తీర్చిదిద్దారు. ఒకే రోజున వేలాది మంది విద్యార్థులతో చేతులు శుభ్రం చేయించి గిన్నిస్ బుక్ రికార్డుల్లో చోటు సంపాదించారు. 16 వేల మందితో అవయవదానానికి అంగీకారపత్రాలు ఇప్పించి శభాష్ అనిపించుకున్నారు. సత్తెనపల్లిలో పాడుబడిన చెరువుని ఎన్టీఆర్ ఘాట్‌గా తీర్చిదిద్దారు. ముఖ్యంగా కోటప్పకొండ అభివృద్ధి, ప్రతి ఇంటికి ఆడబిడ్డల కొరకు టాయిలెట్ ఏర్పాటు చేయడం రాష్ట్రం మొత్తానికే ఆదర్శం.ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో కోడెల శివప్రసాద్‌కి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఆయన రాజకీయ ప్రస్థానం నేటి తరం నాయకులకు ఒక స్ఫూర్తి. ఆయన మన మధ్య భౌతికంగా లేకపోయినా ఒక వైద్యుడిగా, ప్రజలకు దగ్గరైన రాజకీయ నాయకుడిగా, ప్రభావవంతమైన మంత్రిగా, స్పీకర్‌గా తెలుగు రాజకీయ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచారు. కోడెలతో కలిసి పనిచేయడం అదృష్టం. మరువలేని మహనీయుడు కోడెల.

## తారా కళాశాలలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



సందేశం టైమ్స్: సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 17˘ంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జోష్ణ, డాక్టర్ వాణి, డాక్టర్ మల్లిక, వంటి వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడిన తర్వాత నిజాం పరిపాలన అలాగే కొనసాగిందని, నిజాం పాలనలో కాసిం రజ్వి ఆధ్వర్యంలోని ప్రైవేటు సైన్యం తెలంగాణ ప్రజలపై హింసకు పాల్పడడం పట్ల, కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆనాటి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13, 1948న జనరల్ మేజర్ చౌదరి ఆధ్వర్యంలో ఆపరేషన్ పోలో పేరుతో హైదరాబాద్ సంస్థానంపై సైనిక చర్య జరపడం వల్ల హైదరాబాద్ సంస్థానము భారత సమాఖ్యలో సెప్టెంబర్ 17, 1948న విలీనమైంది. ఆనాటి నుండి భారత దేశ సమైక్యలో హైదరాబాద్ సంస్థానము హైదరాబాదు రాష్ట్రము పేరుతో కలిసి పోవడం వల్ల ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ప్రస్తుతం ఈ దినోత్సవాన్ని ప్రజాపాలన దినోత్సవంగా కళాశాలలో జరుపుకోవడం జరిగిందని తెలిపినారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన వక్తృత్వ మరియు వ్యాసరచన పోటీలలో బహుమతి పొందిన వారికి బహుమతులను అందజేయడం జరిగిందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల డాక్టర్ జగదీశ్వర్ ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ జోష్ణ అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సదాశివపేట పట్టణములు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ

నందేశం టైమ్స్:నంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 17 నంగారెడ్డి జిల్లా నదాశివపేట పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా పాలతో పాలాభిషేకం చేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తోట మాజీ మున్సిపాలిటీ చంద్రశేఖర్ పటేల్ మాణిక్ రావు పార్లమెంట్ కన్వర్ కోవూరు సంగమేశ్వర్ శ్రీశైలం శివలింగం శ్రీనివాస్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మోడీ 80 కోట్ల మంది ఆకలి తీర్చి 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకువచ్చారు అన్నారు సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం మోడీ జన్మదిన కావడంతో డబుల్ ధమాకా అని అన్నారు.



## ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న సంగారెడ్డి జిల్లా




సందేశం టైమ్స్, సంగారెడ్డి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 17:తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం ఉదయం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ %డ% టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి అమరవీరుల స్మారక స్థూపానికి నివాళులు అర్పించి, అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తర్వాత పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ, తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు తెలియజేస్తూ, జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్, తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ (%ు+×జ%) చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలో జిల్లా ఎస్పీ జాతీయ పతాకావిష్కరణ




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధిసంగారెడ్డి, సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు (సెప్టెంబర్ 17) సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 8:45 గంటలకు జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ సిబ్బందికి మరియు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పేర్కొంటూ, 1947 ఆగస్టు 15న భారత్ స్వతంత్ర దేశంగా మారినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో కొనసాగిందని, 1948లో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి నేతృత్వంలో జరిగిన ఆపరేషన్ పోలో విజయవంతంగా ముగిసిన అనంతరం, సెప్టెంబర్ 17న నిజాం భారత యూనియన్‌లో విలీనాన్ని ప్రకటించినట్లు గుర్తుచేశారు. అందుకే ఈ రోజును తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు.ప్రజాపాలన అంటే ప్రజల చేత, ప్రజల కోసమే ఏర్పడిన ప్రభుత్వం అని, ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎస్పీ చెప్పారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ సేవలను చేరవేయడమే ప్రజాపాలన ధ్యేయమని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగం ప్రారంభించిన రోజు ఏ ఉత్సాహంతో సమాజ సేవకు అంకితమయ్యామో, అదే ఉత్సాహంతో చివరి దాకా సేవ చేయాలని, తెలంగాణను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మలచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ దినోత్సవం సేవాభావం, సమానత్వం, న్యాయం వంటి విలువలను నెమరువేసే సందర్భమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్తయ్య గౌడ్, ఎఆర్ డీఎస్పీ నరేందర్, అడ్మినిస్ట్రేషన్ అధికారి ఇ. కల్యాణి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ బి. రమేష్, ఐటీ ఇన్‌స్పెక్టర్లు నాగేశ్వర్ రావు, ప్రవీణ్ రెడ్డి, సదా నాగరాజు, ఆర్‌ఐలు రామరావు, రాజశేఖర్ రెడ్డి, డానియల్, ఎస్‌బీ %డ% డీసీఆర్బీ ఏఎస్‌ఐలు, సూపరింటెండెంట్లు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మేడికుంద గ్రామంలో ప్రజాపాలన జెండా ఆవిష్కరణ

సందేశం టైమ్స్, సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (సెప్టెంబర్ 17):సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని వట్‌పల్లి మండల పరిధిలోని మేడికుంద గ్రామంలో ప్రజాస్వామ్య పాలన ప్రారంభమైన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.గ్రామ పంచాయతి ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో "ప్రజాపాలన జెండా" ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ వేడుకలో గ్రామ కార్యదర్శి, ఆత్మ కమిటీ చైర్మన్, మాజీ %వీూజ%, మాజీ సర్పంచ్‌లు, గ్రామ ప్రముఖులు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పంచాయత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండలో కాన్పు.. జిజిహెచ్‌లో మృతి..



వినుకొండ : సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్):పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఏడ్రోజుల క్రితం ప్రసవించిన బాలింత గుంటూరులోని ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో చికిత్స పొందుతూ మృతి చెందారు. కాన్పు సమయంలో వైద్యం వికటించడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిదని మృతురాలి కుటుంబీకులు, బంధువులు మంగళవారం రాత్రి వినుకొండలోని ప్రైవేటు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి బాధితులను స్టేషన్ వద్దకు తీసుకెళ్లగా 7 గంటల నుండి 9 గంటల వరకూ చర్చించారు. ఆస్పత్రి యాజమాన్యం, మృతురాలి కుటుంబీకులతో పోలీసులు మాట్లాడి రాజీ కుదిర్చారు. అసలేం జరిగింద నేదానిపై మృతురాలి కుటుంబీకులు మాట్లా డుతూ.. ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామానికి చెందిన నందిని (20)కి గుంటూరుకు చెందిన శివతో వివాహమైంది. తొలికాన్పు కోసం పుట్టింటికి వచ్చిన నందిని వారం కిందట వినుకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రసవించింది. అయితే మూత్ర విసర్జన బ్లాక్ వద్ద రంధ్రం పడి బాలింత పరిస్థితి విషయమించడంతో జిజిహెచ్‌కు తరలించారు.

# ఎమ్మెల్యే చెప్పినా పట్టించుకుంటేనా..!



వినుకొండ సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్): నూజెండ్ల మండలం ముక్కెళ్లపాడు గ్రామంలో తాగునీటి పైపు లైన్‌పై విద్యుత్ స్తంభం వేయడంతో పైపు పగిలి నీరు వృథాగా పోతున్నాయి. గ్రామానికి తాగునీరు సరఫరా అయ్యే ప్రధాన పైపులైన్ పగిలిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. ఇదంతా జరిగి నాలుగు రోజులవుతున్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. గ్రామంలో 50 ఏళ్ల నాటి విద్యుత్తు స్తంభాలను మార్చి కొత్త వాటిని ఈనెల 11న వేశారు. 12వ తేదీన ఉదయం గ్రామానికి తాగునీటిని విడుదల చేయగా పైల్‌లైన్ పగిలిన విషయం తెలిసింది. ఈ విషయాన్ని విద్యుత్ స్తంభాలు వేయించిన కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లినా, విద్యుత్ శాఖాధికారులకు విన్నవించినా స్పందన లేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఎమ్మెల్యేకు సైతం విన్నవించగా ఆయన పరిష్కారానికి ఆదేశించారని, అయినా మార్పులేదని అంటున్నారు. నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా స్పందించకుంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతోపాటు ఆందోళనకూ పూనుకుంటామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# చిట్టడవిలా జగనన్న కాలనీలు : సిపిఎం



అమరావతి సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్): పేదలకు మండల కేంద్రమైన అమరావతిలో గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చిన జగన్న కాలనీల్లో మౌలిక వసతుల్లేక ఇళ్ల నిర్మాణాలు పడకేశాయని, ఆ ప్రాంతమంతా చిట్టడవిని తలపిస్తోందని సిపిఎం అమరావతి కార్యదర్శి బి.సూరిబాబు అన్నారు. ఆ ప్రాంతాన్ని సిపిఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ శ్లాబ్ పూర్తయిన ఇళ్లల్లోనూ నివాసానికి వీలుగా ఈ ప్రాంతం లేదని, ప్రభుత్వం నుండి నిధులు సరిగా విడుదలవ్వగా కొన్ని ఇళ్ల నిర్మాణం బేస్‌మెంట్ స్థాయిలోనే నిలిచిందని చెప్పారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు నిరుపయోగంగా ఉన్నాయని, తీగలు చోరీకి గురయ్యాయని అన్నారు. తాగునీరు, ఇతర మౌలిక వసతులు లేకపోవడం, ఊరికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండడం వల్ల రాత్రివేళల్లో రాకపోకలకు ప్రజలు భయపడి ఇక్కడ నివాసానికి ప్రజలు ముందుకు రాలేదని తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. ఈ సమస్యలన్నింటినీ కూటమి ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని, కాలనీ అభివృద్ధికి, సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలనలో సిపిఎం అమరావతి రూరల్ మండల కార్యదర్శి సయ్యద్ మోదీన్‌వలి, పౌలు, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**విశ్వకర్మ భగవాన్ సృజనాత్మకతకు ప్రతీక**
**మంత్రి దామోదర్ రాజనర్సింహ**
**ప్రతి నిర్మాణం వెనుక శ్రమజీవి శక్తి ఉంది**
**జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్య**
**శిల్పులు సమాజ నిర్మాణానికి మూల స్తంభాలు**
**టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి**



సందేశం టైమ్స్: సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 17 సెప్టెంబర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మహోన్నత శిల్పి శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి యజ్ఞ మహోత్సవంలో పాల్గొనడం ద్వారా వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి హాజరయ్యారు.

**మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ:**
"విశ్వకర్మ భగవాన్ సృజనాత్మకత, శిల్పకళకు జీవన రూపం. దేశాభివృద్ధిలో శిల్పులు, వృత్తిదారులు, కార్మికుల పాత్ర ఎనలేనిది. నిర్మాణ రంగం నుంచి వర్క్‌షాపుల వరకు ప్రతి వృత్తి విశ్వకర్మ సంప్రదాయ వారసత్వాన్ని మోస్తోంది. ప్రభుత్వం ప్రతి వృత్తిదారునికి గుర్తింపు, ప్రోత్సాహం అందించేందుకు కట్టుబడి ఉంది," అని తెలిపారు.

**కలెక్టర్ పీ. ప్రావీణ్య మాటల్లో:**
"విశ్వకర్మ జయంతి వృత్తిదారుల పండుగ. సమాజ నిర్మాణానికి కార్మికుల శ్రమే మూలస్తంభం. ప్రభుత్వ పథకాల ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాం. యువత నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి. వృత్తులను గౌరవించాలి," అని కలెక్టర్ పేర్కొన్నారు.

**నిర్మలా జగ్గారెడ్డి వ్యాఖ్యానం:**
"విశ్వకర్మ వృత్తిదారులు, శిల్పులు సమాజ నిర్మాణానికి కాంక్రీట్ పునాదులు. వారికి అవసరమైన మార్కెట్ అవకాశాలు, వనరులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి శ్రమికుడికి నైపుణ్య పరంగా ఎదిగే అవకాశాలు ఇవ్వాలి," అని చైర్మన్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, మాధురి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17: 2025-26 పత్తి కొనుగోలు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్య బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత మిల్లర్లు, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు


**జిల్లాలో 3.48 లక్షల ఎకరాల్లో పత్తి సాగు**
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 3,48,775 ఎకరాల్లో పత్తి సాగు జరగగా, 2,79,020 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. ఈ దిగుబడి మేరకు సజావుగా కొనుగోలు ప్రక్రియ కొనసాగించేందుకు అన్ని చర్యలు ముందస్తుగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులను ఆదేశించారు.

**24 జిన్నింగ్ మిల్లుల నుంచి సీసీఐ ద్వారా కొనుగోలు**
జిల్లాలోని ఆరు మార్కెట్ యార్డుల పరిధిలో 24 జిన్నింగ్ మిల్లుల ద్వారా సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు ప్రారంభించేందుకు పూర్తి సన్నాహాలు చేయాలన్నారు. సీసీఐ ద్వారా అమ్మకానికి రైతులు ఆధార్ ఆధారిత బ్యాంక్ ఖాతా తప్పనిసరిగా కలిగి ఉండాలి. చెల్లింపులు ఆధార్‌తో అనుసంధానమైన ఖాతాలోకి మాత్రమే జమ చేయబడతాయని తెలిపారు.

**జిన్నింగ్ మిల్లుల్లో తనిఖీలు భద్రతా చర్యలు తప్పనిసరి**
జిల్లాలో ఉన్న అన్ని జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసి, సరైన ప్రమాణాల్లో ఉన్నట్లు చూడాలని కలెక్టర్ సూచించారు. లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు తగిన తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. అలాగే అగ్నిమాపక శాఖ అధికారులు ప్రతి మిల్లులో విజిట్ చేసి, భద్రతా మార్గదర్శకాలను ఇవ్వాలని తెలిపారు.

**రైతులకు మౌలిక సదుపాయాలు %-% టోకెన్ విధానం అమలు**
మిల్లులకు వచ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పత్తి కొనుగోలు సమయంలో టోకెన్ సిస్టమ్ అమలు చేయడం ద్వారా క్రమబద్ధంగా వ్యవస్థ కొనసాగించాల్సిందిగా సూచించారు.
ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి, జిల్లా మార్కెటింగ్ అధికారి రషీద్, వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, అగ్నిమాపక శాఖ, రవాణా శాఖ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# బీచ్ రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు



కొత్తపలి సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ సమీపంలో కొత్తపట్నం వద్ద అలల ధాటికి కోతకు గురైన రక్షణ గట్టుకు, బీచ్ రోడ్డుకు తా త్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఇటీవల బం గాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కొత్తపట్నం వద్ద బీచ్‌రోడ్డుకు రక్షణగా గతంలో ఏర్పాటుచేసిన బండరాళ్ల, బీచ్‌రోడ్డు కోతకు గురవడం విధితమే. ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో పెద్ద సైజు బండరాళ్లను కొత్తపట్నం తరలించి తాత్కాలికంగా కోత నివారణకు చర్యలు చేపట్టారు. అలాగే కొత్తపట్నం, సుబ్బంపేట వద్ద రోడ్డుకు ఏర్పడిన గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టారు.

# ఆటో డ్రైవర్లకు భరోసా ప్రతి ఒక్కరికీ రూ.15 వేల ఆర్థిక సాయం

## నేటి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
## 19వ తేదీ వరకే గడువు
## 22వ తేదీన క్షేత్రస్థాయిలో పరిశీలన
## 24న అర్హుల జాబితా విడుదల
## దసరా పండుగనాడు డ్రైవర్ల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ



సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్):ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకువచ్చింది. అర్హులైన ఆటో కార్మికులకు రూ.15 వేల చొప్పున దసరా పండుగ రోజున బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. ఇందుకోసం బుధవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ ప్రకటనపై ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.స్త్రీశక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడంతో ఆటోలను ఆశ్రయించే ప్రయాణికులు తగ్గిపోయి, ఆదాయాన్ని కోల్పోతున్న ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించనున్నట్టు సీఎం చంద్రబాబునాయుడు ఇటీవల అనంతపురంలో నిర్వహించిన 'సూపర్ సిక్స్– సూపర్‌హిట్' సభలో ప్రకటించిన సంగతి తెలిసిందే. రవాణా శాఖ గణాంకాల ప్రకారం జిల్లాలో సుమారు 40 వేల ఆటోలు ఉన్నాయి. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర పేరుతో ఏటా రూ.10 వేలు మాత్రమే అందించింది. కూటమి ప్రభుత్వం మరో 50 శాతం అధికంగా..అంటే రూ.15 వేల చొప్పున చెల్లించనున్నట్లు ప్రకటించింది. దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపికపై రవాణా శాఖ అధికారులకు విధి విధానాలను జారీ చేసింది.ఆటోరిక్షా, మోటారు క్యాబ్, మ్యాక్సీక్యాబ్‌ను సొంతంగా నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే వారికే ఈ పథకం వర్తిస్తుంది. ఆధార్ కార్డు, బియ్యం రేషన్ కార్డు ఉండాలి. ఏపీ రవాణా శాఖ జారీచేసిన డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఫిట్‌నెస్, ట్యాక్స్ వంటివి చెల్లుబాటు అయ్యే రికార్డులు ఉండాలి. ఆటోలకు ఒక నెలలోపు తీసుకున్న ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి. ప్రయాణికులను చేరవేసే వాహనాలు నడిపేవారు మాత్రమే ఈ పథకానికి అర్హులు. సరకు రవాణా వాహనాలు నడిపేవారు ఈ పథకానికి అర్హులు కారు. ఒక కుటుంబంలో ఒక వాహనానికి మాత్రమే పథకం వర్తిస్తుంది. ఇతర వృత్తి సంబంధిత ప్రభుత్వ పథకాల్లో లబ్ధిదారులు అయితే.. ఈ పథకానికి అనర్హులుగా పరిగణిస్తారు. దరఖాస్తుదారుల కుటుంబ సభ్యుల్లో ప్రభుత్వ ఉద్యోగులు లేదా ఉద్యోగ విరమణ చేసినవారు ఉండకూడదు. అయితే పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు వెసులుబాటు కల్పించారు. ఆదాయ పన్ను చెల్లింపుదారులు, నెలకు 300 యూనిట్లకంటే ఎక్కువ (12 నెలల సగటు) విద్యుత్ వినియోగించేవారు, పల్లం భూమి మూడు ఎకరాలు, మెట్ట పది ఎకరాలకు మించి ఉన్నవారు ఈ పథకానికి అనర్హులవుతారు. పట్టణ ప్రాంతంలో 1,000 చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నివాస భవనం వున్నవారు, లీజు/ అద్దెకు తీసుకుని వాహనాలు, ఆర్టీఓ చలానాలు బాకీ ఉన్న వాహనాలు ఈ పథకం కిందకు రావు.దరఖాస్తుకు మూడు రోజులే గడువుఅర్హులైన ఆటో రిక్షా, మోటారు క్యాబ్, మ్యాక్సీక్యాబ్‌ల డ్రైవర్లు బుధవారం నుంచి జీఎస్‌డబ్ల్యూఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ నెల 19వ తేదీ వరకే గడువు ఉంది. అందిన దరఖాస్తులపై గ్రామ/వార్డు సచివాలయాల సిబ్బంది 22వ తేదీన క్షేత్రస్థాయిలో విచారణ జరుపుతారు. ఎంపీడీఓలు/జీవీఎంసీ జోనల్ కమిషనర్‌లు తుది జాబితాలను కలెక్టర్‌కు పంపారు. అర్హుల జాబితాను ఈ నెల 24వ తేదీన ప్రకటిస్తారు. ఈ పథకానికి అర్హులుగా ఎంపికైన వారికి దసరా పండుగ రోజున బ్యాంకు ఖాతాలో నగదు జమ అవుతుంది.

# రాగల ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు

## వరిలో కలుపు బెడదను నివారించుకోవాలి
## అనకాపల్లి ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ ముకుందరావు

అనకాపల్లిఅగ్రికల్చర్ సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్): రాగల ఐదు రోజుల్లో జిల్లాలో ఆకాశం మేఘావృతమై ఉండి తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ సీహెచ్.ముకుందరావు తెలిపారు. ఆర్ఏఆర్ఎస్‌లో జరిగిన వాతావరణ ఆధారిత వ్యవసాయం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 33.1 నుంచి 34.2 డిగ్రీలు, కనిష్ఠంగా 25.8 నుంచి 26 డిగ్రీల వరకు నమోదు అవుతాయన్నారు. వర్షాల కారణంగా వరి పొలాల్లో కలుపు సమస్య పెరిగే అవకాశం వుందని, దీని నివారణకు 30 రోజుల క్రితం నాట్లు వేసిన లేదా నేరుగా విత్తిన పొలంలో ఎకరాకు ఎనిమిది గ్రాముల మెట్‌సల్ఫ్యూరాన్ మిథైల్ పదిశాతం, క్లోరరిమ్యురాన్ ఇథైల్ పది శాతం మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. దుబ్బు చేసే దశలో ఉన్న వరి పైరుకు 25 కిలోల యూరియాను బురద పదునులో చల్లాలని సూచించారు. వరిలో పొడ తెగులు నివారణకు హెక్సాకోనజోల్ మందును లీటరు నీటికి రెండు మిల్లీలీటర్ల చొప్పున కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. కాండం తొలుచు, ఆకుమడత పురుగులు ఆశిస్తే కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 4జీ గుళికలను ఎకరాకు ఎనిమిది కిలోల చొప్పున పొలంలో చల్లుకోవాలని చెప్పారు. 40 నుంచి 50 రోజుల వయసుగల వెదవరి పైరుకు పైపాటుగా ఎకరాకు 25 కిలోల యూరియా వేసుకోవాలన్నారు.రాగి (చోడి) పైరులో అగ్గితెగులు నివారణకు కార్బండిజమ్ మందు లీటరు నీటికి ఒక గ్రాము చొప్పున కలిపి పిచికారీ చేయాలని ఏడీఆర్ సూచించారు. కంది పైరును




ఎండుతెగులు ఆశిస్తే.. కాపర్‌ఆక్సీక్లోరైడ్ మందును లీటరు నీటికి మూడు గ్రాముల చొప్పున కలిపి మొక్కల మొదళ్లు తడిసేలా పిచికారీ చేయాలన్నారు. చెరకు పైరులో మొవ్వకుళు తెగులు నివారణకు లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ లేదా మూడు గ్రాముల మాంకోజెట్‌ను కలిపి పిచికారీ చేయాలని చెప్పారు.వర్షాధార చెరకు తోటల్లో తీగజాతి కలుపు మొక్కల సమస్య ఎక్కువగా ఉన్నట్టయితే క్లోరిమ్యురాన్ ఇథైల్/ మెట్‌సెల్ఫ్యూరాన్మిథైల్ మందును ఎకరాకు ఎనిమిది గ్రాముల చొప్పున 200 లీట్ల నీటిలో కలిపిపిచికారీ చేయాలని ఏడీఆర్ ముకుందరావు చెప్పారు. ఈ సమావేశంలో డాక్టర్ కేవీరమణమూర్తి, డాక్టర్ డి.ఆదిలక్ష్మి, డాక్టర్ వి.గౌరి, డాక్టర్ ఆర్.సరిత, డాక్టర్ సిహెచ్.రామలక్ష్మి, డాక్టర్ వి.చంద్ర పాల్గొన్నారు.

# జిందాల్ నిర్వాసితుల నిరసన





ఎస్.కోట రూరల్ సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్): జిందాల్ పరిశ్రమకు తమ భూములు ఇచ్చి 18 ఏళ్లు అయినా పరిశ్రమ రాలేదని.. అప్పటి నుంచి పరిశ్రమ యాజమాన్యం తమకు ఎంత డబ్బు ఇచ్చిందో అంతా తిరిగి ఇచ్చేస్తామని.. తమ భూములు తమకు వెనక్కి ఇవ్వాలని జిందాల్ నిర్వాసితులు కోరారు. ఈ మేరకు మంగళవారం బొడ్డవర గ్రామం వద్ద నిరసన నిర్వహించారు.జిందాల్ నిర్వాసితులు జాతీయ ఎస్టీ కమిషన్‌కు గతంలో చేసిన ఫిర్యాదుపై ఈనెల 19న హైదరాబాద్‌లో విచారణ నిర్వహిస్తు న్నట్టు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. బొడ్డవర గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. జిందాల్ నిర్వాసితుల సమస్యపై తాను గత నెలలో జాతీయ ఎస్టీ, ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించానని, ఈనెల 10వ తేదీన నిర్వాసితులు స్వయంగా వెళ్లి కలిశారని ఆయన చెప్పారు. ఈసందర్భంగా ఈ అంశంపై నిగ్గు తేల్చేందుకు జాతీయ ఎస్టీ కమిషన్ 19న విచారణ చేపట్టనున్నదని ఆయన తెలిపారు. ఈ విచారణకు తనతోపాటు నిర్వాసితులు రావాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రిన్సిపాల్ కార్యదర్శితో పాటు జిల్లా కలెక్టర్ హాజరవుతారని ఆయన తెలిపారు.

# ఉల్లి రైతుకు.. కన్నీటి కష్టాలు!

## బారులుతీరిన ఉల్లిగడ్డల వాహనాలు
## మార్కెట్లో గుట్టలుగా నిల్వలు, రోడ్డుపై వాహనాల బారులు
## %'ఉచిత' ప్రచారంతో ఎత్తుకుపోయిన జనం

కర్నూలు, సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్): ఉల్లి రైతును కష్టాలు చుట్టుముట్టాయి. కాయకష్టం చేసి, చేతిలో ఉన్నదంతా పెట్టుబడిగా పెట్టి.. పండించిన పంటను ఏం చేసుకోవాలో తెలియని దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. మార్కెట్లో చూస్తే ఉల్లి బస్తాలు గుట్టలుగా పడి ఉన్నాయి. రోడ్డుపై ఇంకా ఉల్లి లోడులతో వాహనాలు వస్తూనే ఉన్నాయి. మార్కెట్లో కుళ్లిపోయిన ఉల్లిని డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ... ఇదంతా ఒక ఎత్తయితే.. ఉల్లి గడ్డలను ఉచితంగా ఇచ్చేస్తున్నారనే ప్రచారం ఎలా జరిగిందో ఏమో.. స్థానిక జనం ఆటోలు, బైక్‌లపై వచ్చి మార్కెట్లో ఉన్న బస్తాలను ఎత్తుకు పోయారు. మన రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాలే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా, కర్ణాటకలోని రాయచూరు జిల్లాల నుంచి కూడా రైతులు పండించిన ఉల్లి దిగుబడులు అమ్మకానికి కర్నూలు మార్కెట్‌కు వస్తున్నాయి. ఒక్క కర్నూలు జిల్లా నుంచే ఈ సీజన్‌లో 15.50 లక్షల క్వింటాళ్లు దిగుబడి వచ్చిందని అధికారుల అంచనా. ఇది కాకుండా నంద్యాల, అనంతపురం, కడప తదితర జిల్లాల నుంచి కూడా రైతులు అమ్మకానికి దిగుబడులు భారీగా తీసుకొస్తున్నారు. గతేడాది క్వింటా రూ.5 వేల వరకు ధర పలికితే, ఈ ఏడాది క్వింటా రూ.350 నుంచి రూ.500లకు కూడా కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడంతో కొందరు రైతులు పొలాల్లోనే పంటను వదిలేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం క్వింటాకు రూ.1,200 మద్దతు ధర ప్రకటించి ఏపీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేయడం రైతులకు ఊరట ఇచ్చింది. ఏపీ మార్క్‌ఫెడ్ 60,057 క్వింటాళ్లు కొనుగోలు చేసింది. అందులో 3,423 టన్నులు మాత్రమే రాష్ట్రంలోని రైతు బజార్లు, సంక్షేమ హాస్టళ్లకు సరఫరా చేయగా, మిగిలిన 2,631 టన్నుల పంటను మార్కెట్‌లో నిల్వ చేశారు. వ్యాపారులు కొనుగోలు చేసిన 6,202 టన్నుల్లో సగం మార్కెట్ యార్డులోనే ఉండిపోయింది. యార్డులో ఉన్న ఉల్లి గడ్డలు కుళ్లిపోవడంతో దాదాపు వంద క్వింటాళ్లకుపైగా డంపింగ్ యార్డుకు తరలించారు.



ఏ ప్లాట్‌ఫారంపై చూసినా ఉల్లి బస్తాలు గుట్టలు గుట్టలుగా పేరుకుపోయాయి. మరోవైపు రైతులు భారీ ఎత్తున ఉల్లి పంటను మార్కెట్‌కు తెస్తున్నారు. మార్కెట్ అంతా నిండిపోవడంతో ఎక్కడ నిల్వ చేయాలో తెలియని పరిస్థితి ఉంది. మంగళవారం రైతులు భారీ ఎత్తున ఉల్లి దిగుబడులు అమ్మకానికి మార్కెట్‌కు తీసుకొచ్చారు. కాగా, ఉల్లిగడ్డలు ఉచితంగా ఇస్తారని పరిసర కాలనీవాసులకు ఎవరు సమాచారమిచ్చారో తెలియదు. ఆటోలు, బైకులపై వచ్చి వ్యాపారులు, రైతులు మార్కెట్‌లో ఉంచిన ఉల్లి బస్తాలను ఇష్టారాజ్యంగా తీసుకెళ్లారు. ఆటోలు, బైకులపై వచ్చి ఉల్లి బస్తాలు ఎత్తుకెళ్లారు. ఈ పరిస్థితిని చూసి ఉల్లి రైతులు కన్నీరు పెట్టుకున్నారు

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

ఆదోని సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్): పశువుల దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను ఆదోని వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఆదోని డీఎస్పీ హేమలత ఆధ్వర్యంలో సీఐలు శ్రీరామ్, రాజశేఖర్‌రెడ్డి బృందంగా ఏర్పడి ఆదోని శివారులో 16 మంది ముఠా సభ్యులను అరెస్టు చేశారు. మరో తొమ్మిది మంది పరారీలో ఉన్నారు. అరెస్టు అయిన వారి నుంచి 542 పశువులు, పందులు, మేకలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.1,49,33,000గా అంచనా వేశారు. రెండు ట్రాలీ వాహనాలు, కారు, ఇనుప రాడ్లు, కత్తులు, రాళ్లు, సీసాలు, కారం పొడి, ఖాళీ కూల్ డ్రింక్స్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రాత్రిపూట పశువులను వాహనాల్లో తరలించే వీరు అడ్డొచ్చిన వారిపై విచక్షణారహితంగా దాడులు చేసేవారని పోలీసులు తెలిపారు. రెండు వారాల క్రితం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు, ఆదోనిలో పందుల యజమానులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు పోలీసులు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రంలోనూ వీరి నేరాలు వెలుగులోకి వచ్చాయి. జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లోనూ పశు



వుల దొంగతనాలతో పాటు రాబరీ, డెకాయిట్లకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు వీరిపై 40 కేసులు నమోదు అయ్యాయని చెప్పారు.కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వీరు పశువుల కదలికల సమాచారాన్ని అందించేందుకు ప్రత్యేక ఇన్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకున్నారు. 25 మంది సభ్యులతో గ్యాంగ్‌గా ఏర్పడ్డారు. పశువులను దొంగతనాలు చేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు పోలీసులు గుర్తించారు.ఎరుకల ముత్తన్న, భజంత్రీ కృష్ణ, సిద్ధు, మల్లికార్జున, చంద్ర, పూసలప్ప, రంగన్న, ఎరుకలి నాగరాజు, హనుమంతు, అర్జున్, ఎరుకలి మహేశ్, లంబాడి శంకర్, వాల్మీకి వెంకటేశ్, ఆంజనేయులు, ఎరుకలి సురేష్, రవిచంద్రను పోలీసులు అరెస్టు చేశారు. మరో 9 మంది అక్కడి నుంచి పరారయ్యాని పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం.. జ్వరం వచ్చిందన్న రోగికి రేబిస్ టీకా..




మహబూబ్ నగర్: సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్): ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు ఆధునిక సౌకర్యాలు, నూతన భవనాలు, ఔషధాలు, ఆసుపత్రిలో సరిపడినంత వైద్య సిబ్బందిని ఏర్పాటు చేస్తూ.. ముందుకెళు్తన్నాయి. అయినా కూడా కొంతమంది పూర్తిగా ప్రభుత్వ ఆసుపత్రులను నమ్మడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అంటే జంకుతున్నారు. దీనికి కారణం.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అప్పుడప్పుడు జరిగే కొన్ని ఘటనలు. దానిలో ముఖ్యంగా ఆసుపత్రుల్లో వైద్యుల నిర్లక్ష్యం. కొంతమంది వైద్యుల నిర్లక్ష్యంతో సంభవించే ఘటనలు ప్రభుత్వ ఆసుపత్రుల పైనా ఉన్న కొద్ది నమ్మకాన్ని కూడా పోగొట్టేలా చేస్తున్నాయి. తాజాగా అలాంటి ఘటనే ఒకటి చోటుచేసుకుంది.మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు తీవ్ర నిర్లక్ష్యం వహించారు. జ్వరం వచ్చిందని ఆస్పత్రికి వచ్చిన ఓ రోగికి కుక్క కాటు రేబిస్ టీకా ఇచ్చారు వైద్యులు. విషయం తెలుసుకున్న రోగికి ఒక్కసారిగా గుండె ఆగినంత పని అయ్యింది. అయితే.. ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు ఉ ండవని వైద్యులు చెప్పడంతో ఊపిరి పీల్చుకున్నాడు. రోగిని పర్యవేక్షణలో ఉంచినట్లు వైద్యులు తెలిపారు. ఏఎన్ఎం వల్ల పొరపాటు జరిగిందని వైద్యులు పేర్కొన్నారు. వైద్యుల నిర్లక్ష్యం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నాలాలో గల్లంతైన వారి కోసం డ్రోన్లతో గాలింపు



హైదరాబాద్ సిటీ: సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్): మాంగార్ బస్తీ, ముషీరాబాద్ వినోభానగర్‌లోని నాలాల్లో పడి గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. మూడు రోజులుగా హైడ్రా డీఆర్ఎఫ్ బృందాలు గాలిస్తున్నా ఫలితం లభించలేదు. ఘటనలు జరిగిన ప్రాంతాలు, పరిసరాల్లోని వరద నీటి కాలువల క్యాచ్‌పిట్ మూతలు తెరిచి చూస్తున్నారు.%మూసీ నదిలో డ్రోన్ల ద్వారా పరిశీలన చేపట్టారు. ఇదిలా ఉండగా వినోభానగర్‌నాలాలో గల్లంతైన దినేష్ ద్విచక్ర వాహనాన్ని ఘటన జరిగిన 150 మీటర్ల దూరంలో గుర్తించారు. ఆసిఫనగర్‌లోని అఫ్జల్‌సాగర్ నాలాలో గల్లంతైన అర్జున్, రాముల ఆచూకీ కూడా ఇంకా లభించలేదు. దీంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

# యాచకురాలిపై అత్యాచారం!




ఇబ్రహీంపట్నం/రాజేంద్రనగర్/కుషాయిగూడ, సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్): ఓ కామాంధుడు కన్నూమిన్ను కానకుండా యాచకురాలిని చెరబట్టాడు. ఈ ఘటన రాత్రి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం బస్టాండులో చోటు చేసుకుంది. గుజరాత్‌కు చెందిన 55 ఏళ్ల మహిళ కొంతకాలంగా ఇబ్రహీంపట్నంలో భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో బస్టాండులో నిద్రిస్తున్న ఆమెపై గుర్తు తెలియని దుండగుడు అత్యాచారానికి ఒడిగట్టాడు. సమాచారం అందుకున్న పోలీసులు రక్తస్రావంతో పడిపోయి ఉన్న బాధితురాలిని వనస్థలీపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. దుండగుణ్ని త్వరలోనే పట్టుకుంటామని సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. మరో ఘటనలో ఇద్దరు గుర్తు తెలియని మహిళల మృతదేహాలను పోలీసులు గుర్తించారు. కిస్మత్‌పూర్ బ్రిడ్జి కింద మృతదేహం ఉన్నట్లు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. సుమారు 25 నుంచి 28 సంవత్సరాల వయసు ఉన్న యువతి మృతదేహంగా గుర్తించారు. ఆమెపై అత్యాచారం చేసి అనంతరం హత్య చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండడంతో ఈ హత్య మూడు రోజుల క్రితమే జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. అలాగే, చర్లపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో ఓ గోనె సంచిలో మహిళ మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఓ సంచిలో గోడ పక్కన పడేసిన మృతదేహాన్ని గుర్తించారు. ఆ మృతదేహం బాగా కుళ్లిన స్థితిలో ఉన్న ఉన్నట్లు తెలిపారు. దుండగులు ఎక్కడో హత్య చేసి ఇక్కడ పడేసి వెళ్లి ఉంటారని, పరిసర ప్రాంతాల సీసీ ఫ్టుటేజీలు పరిశీలిస్తున్నట్లు చర్లపల్లి పోలీసులు తెలిపారు.

# అది నేలకొండపల్లి ఎందుకు కాకూడదు!?



హైదరాబాద్, సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్):కాకతీయుల మూల పురుషుడు గుండన జన్మస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని 'కాకర్తి' అని, ఆ గ్రామం ఇప్పుడు కనిపించడం లేదని, కానీ, గత కాలంలో ఎన్నడో ఉండవచ్చని చరిత్రకారులు చెప్పడం ఊహ మాత్రమేనని చరిత్ర పరిరక్షణ వేదిక వ్యాఖ్యానించింది. చరిత్రకు సంబంధించిన ఆధారాల పేరిట కాల్పనిక ఊహలు జోడించడం చరిత్ర వక్రీకరణకు దారి తీస్తుందని పేర్కొంది. 'కొండపల్లి సీమలో కాకతీయం' పేరిట పురావస్తు, చరిత్రకారులను ఉటంకిస్తూ దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. దీనిపై చరిత్ర పరిరక్షణ వేదిక పేరిట పూర్వ సంపాదకులు కె. రామచంద్రమూర్తి, కె.శ్రీనివాస్, ఆర్యకళ మూజియం డైరెక్టర్ జయధీర్ తిరుమలరావు, దక్కన్ హెరిటేజ్ ట్రస్ట్ చైర్మన్ మణికొండ వేదకుమార్, పురావస్తు, మ్యూజియం శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ఎస్ రంగాచార్యులు, చరిత్ర పరిశోధకుడు సంగిశెట్టి శ్రీనివాస్, కొత్త తెలంగాణ చరిత్ర బృందానికి చెందిన రామోజు హరగోపాల్, బీవీ భద్రగిరీశ్, కట్టా శ్రీనివాస్, టార్చ్ ప్రధాన కార్యదర్శి అరవింద్ ఆర్య, తెలంగాణ పరిరక్షణ వేదికకు చెందిన పసునూరి రవీందర్ ఓ ప్రకటన విడుదల చేశారు. కాకర్తి గ్రామం ఎక్కడ ఉందో గుర్తించకుండానే, శాసన పాఠాలు వెల్లడించకుండానే స్వకపోలకల్పిత చరిత్రను ధ్రువీకరించడం సముచితం కాదని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడలో లభించిన తామ్ర శాసనాల్లో పేర్కొన్న కొండపల్లిసీమ అంటే విజయవాడ పక్కన ఉన్న కొండపల్లి అంటున్నారని, కానీ, కోదాడకు 15 కిలోమీటర్ల దూరంలోని నేలకొండపల్లి ఎందుకు కాకూడదో మైసూరులోని భారత శాసనాధ్యయన శాఖ అధికారికంగా సమాధానం ఇవ్వాల్సి ఉందని డిమాండ్ చేశారు. కోదాడ శాసనాల్లో పేర్కొన్న గ్రామాల్లో యాతవాకిల్ల, లోచెరువులు, కుడకుడ, ఘట్టికల్లు, మూసీ నది ప్రవాహం సూర్యాపేట జిల్లాలో.. కాకర్తి చుట్టూ ఉన్న పాలేరు, జువ్విపాడు ఖమ్మం జిల్లాలో ఉన్నాయని, మిగతా గ్రామాల పేర్లు కూడా ఆ పరిసర ప్రాంతాల్లోనే పరిశీలిస్తే తెలుస్తుందని వ్యాఖ్యానించారు. క్రీ.శ. 900 సంవత్సరానికి ముందు కాకర్తి గ్రామం ఉండేదని ఊహించి స్థపతి నాగిరెడ్డి చెప్పడం సరికాదని, అది చరిత్ర ఆధారాలను విస్మరించడమేనని, ప్రతిపాదన తప్పుగా చేసి దాని కోసం ఇప్పుడు సదరు గ్రామాన్ని వెతుకుతున్నామని చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోందని తప్పుబట్టారు. ఈ అంశం మైసూరులోని భారత పురావస్తు సర్వేక్షణ శాసన విభాగం డైరెక్టర్ మునిరత్నం రెడ్డి అభిప్రాయమా లేదా సంస్థ అధికారిక ప్రకటనా అని ప్రశ్నించారు.

# లంచం సొమ్ము నా ఒక్కదానికే కాదు



హైదరాబాద్, సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్): నార్సింగ్ మునిసిపాలిటీలో రూ. 4 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సాక మణిహారిక కేసులో కొత్త విషయాలు బయటకు వస్తున్నాయి. లంచం సొమ్ము తనకొక్కదానికే కాదని కమిషనర్, లీగల్ అడ్వైజర్, కంప్యూటర్ ఆపరేటర్ కలిసి పంచుకుంటామని మణిహారిక బాధితుడితో మాట్లాడిన సంభాషణకు సంబంధించిన డిజిటల్ ఫైల్‌ను ఏసీబీ అధికారులు కోర్టులో సమర్పించారు. ఈ కేసులో మునిసిపల్ లీగల్ అడ్వైజర్‌గా పనిచేస్తున్న లక్ష్మణ్ కీలకపాత్ర పోషించాడని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. మంచిరేవుల గ్రామంలో వెయ్యి గజాల స్థలానికి ఎల్ఆర్ఎస్ కోసం ఓ వ్యక్తి రూ. 6,65,002 ఫీజు చెల్లించారు. అయితే, ఆ ఫైల్ క్లియర్ కావాలంటే లంచం కావాల్సిందేనని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మణిహారిక పట్టుబట్టారు. మలక్‌పేటలో ఉన్న తమ లీగల్ అడ్వైజర్ లక్ష్మణ్‌ను కలవాలని చెప్పారు. ఈ క్రమంలో బాధితుడు లక్ష్మణ్‌ను కలిశాడు. ఫైల్ క్లియర్ కావాలంటే రూ. 10 లక్షలు ఇవ్వాలని లక్ష్మణ్ పేర్కొన్నాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు బాధితుడికి సీక్రెట్ కెమెరాను ఇచ్చారు. ఈ క్రమంలో ఇటీవల సదరు వ్యక్తి నార్సింగ్ మునిసిపాలిటీకి వెళ్లి మణిహారికను కలిశాడు. లక్ష్మణ్ అడిగిన రూ. 10 లక్షలు ఇవ్వలేనని, కొంత తగ్గించాలని ప్రాధేయపడ్డాడు. దీంతో తనకు రూ. 4 లక్షలు, రూ. 50 వేలు లక్ష్మణ్‌కు ఇవ్వాలని మణిహారిక సూచించారు. తానొక్కదాన్నే డబ్బు తీసుకోవడం లేదని, నార్సింగ్ మునిసిపల్ కమిషనర్, కంప్యూటర్ ఆపరేటర్ పంచుకుంటామని మణిహారిక పేర్కొన్నారు. అనంతరం బాధితుడు మణిహారికకు డబ్బు ఇవ్వగానే ఏసీబీ అధికారులు ఆమెను పట్టుకున్నారు. ఈ కేసులో నార్సింగ్ మునిసిపల్ కమిషనర్, కంప్యూటర్ ఆపరేటర్ మధు, లీగల్ అడ్వైజర్ లక్ష్మణ్‌కు సంబంధం ఉందని వెల్లడైన నేపథ్యంలో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తున్నామని ఏసీబీ అధికారులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

# రాత్రివేళల్లో మెట్రో స్టేషన్ల దగ్గర మహిళలపై లైంగిక వేధింపులు


## రాత్రి సమయాల్లో బోగీల్లో లైటింగ్ తక్కువ

## ఈథేమ్స్ బిజినెస్ స్కూల్ విద్యార్థుల సర్వేలో వెల్లడి



హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్): మెట్రో రైల్వే స్టేషన్ల వద్ద రాత్రి పూట మహిళా ప్రయాణికులు లైంగిక వేధింపులు, ఆకతాయిల ఆగడాలను ఎదుర్కొంటున్నట్లు ఈథేమ్స్ బిజినెస్ స్కూల్‌కు చెందిన బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(బీబీఏ) సెకండియర్ విద్యార్థుల సర్వేలో తేలింది. రాత్రి సమయాల్లో మెట్రో బోగీల్లో లైటింగ్ తక్కువగా ఉంటున్నట్లు వెల్లడైంది. మెట్రో రైల్వే స్టేషన్లలో సీసీ కెమెరాలు, మహిళలకు ప్రత్యేక బోగీలు ఉన్నప్పటికీ సిబ్బంది పర్యవేక్షణ కొరత ఉందని మహిళా ప్రయాణికులు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో రోజుకు సగటున 4.80 లక్షల మందికి ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్న మెట్రో రైళ్లలో మహిళల ప్రయాణం, భద్రతపై విద్యార్థులు 15రోజుల పాటు సర్వే నిర్వహించారు. ఆ రిపోర్టును ఈథేమ్స్ బిజినెస్ స్కూల్ చైర్మన్ కాళీప్రసాద్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. విద్యార్థులు అమీనాబేగం, ఖతీజా తుల్‌కుబ్రా, తరుణిరెడ్డి, సుఖ్‌జోథ్‌సింగ్ ఈ రిపోర్టును రూపొందించారు. ఈ రిపోర్టును మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, తెలంగాణ మహిళా భద్రతా విభాగం డీజీ శిఖాగోయల్‌కు కూడా అందజేశారు. విద్యార్థులు ప్రపంచంలోని 247పైగా మెట్రోలు, మన దేశంలోని 15 మెట్రోలతో హైదరాబాద్ మెట్రోను పోల్చి చూశారు. అన్నింటితో పోల్చి చూస్తే హైదరాబాద్ మెట్రో భద్రతాపరంగా బాగుందన్నారు. ఈథేమ్స్ బిజినెస్ స్కూల్ విద్యార్థులు రాయదుర్గం, జూబ్లీహిల్స్ రోడ్ నంబర్-5, పంజాగుట్ట, ఎర్రమంజిల్, ప్యారడైజ్, సికింద్రాబాద్ ఈస్ట్, ఉప్పల్, నాగోల్ తదితర స్టేషన్లలో ఉదయం 9 నుంచి రాత్రి 10 గంటల వరకు 15 రోజులపాటు సర్వే నిర్వహించారు. మొత్తం 410 మంది ప్రయాణికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సర్వే ప్రకారం.. మెట్రో స్టేషన్ల దగ్గర తాము లైంగిక వేధింపులకు గురైనట్లు 11్న మంది మహిళలు చెప్పారు.

# ఏపీ సైనిక్ స్కూల్‌లో చదివితే స్థానికుడు కాదా?



హైదరాబాద్, సెప్టెంబర్ 17 (సందేశం టైమ్స్): ఏపీలో ఉన్న సైనిక్ స్కూల్‌లో తెలంగాణ కోటాలో, తెలంగాణ ప్రభుత్వ నిధులతో చదివిన విద్యార్థికి తెలంగాణ స్థానికత వర్తించదని ఎలా అంటారని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయాన్ని హైకోర్టు ప్రశ్నించింది. తెలంగాణ ప్రభుత్వ నిధులతో, తెలంగాణ కోటాలో ఏపీలోని సైనిక్ స్కూల్‌లో చదివిన తనను వైద్యవిద్య ప్రవేశాల్లో స్థానికుడిగా గుర్తించడం లేదంటూ వనపర్తి జిల్లాకు చెందిన ఎం.శశికిరణ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దానిపై చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌ల ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. నిజానికి జీవో 33పై సుప్రీంకోర్టులో వాదనల సందర్భంగా ఈఅంశం చర్చకు రాలేదని.. అందువల్ల మినహాయింపు వర్తించే అంశాల్లో సైనిక్ స్కూల్ అంశాన్ని ప్రస్తావించకపోయి ఉండవచ్చని పేర్కొంది. అయితే ఏపీలోని సైనిక్ స్కూల్‌లో తెలంగాణ కోటాకింద చదివిన మరో విద్యార్థికి తెలంగాణలో ఇంజినీరింగ్ ప్రవేశాలకు స్థానికత వర్తిస్తుందని హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ధర్మాసనం గుర్తుచేసింది. మరోవైపు సుప్రీంకోర్టు తర్వాత ఇలాంటి పరిస్థితి ఎదురవడం ఇదే మొదటిసారని, ప్రభుత్వం దీనిని పరిశీలించాల్సి ఉందని కాళోజీ వర్సిటీ తరఫు న్యాయవాది టి.శరత్ ధర్మాసనానికి వివరించారు.




# క్రీడావార్తలు




## పైక్రాఫ్ట్‌ను తొలగించం పీసీబీ ఫిర్యాదును తిరస్కరించిన ఐసీసీ




దుబాయ్: 'కరచాలన వివాదం' నేపథ్యంలో మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తప్పించాలన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) డిమాండ్‌ను ఐసీసీ తిరస్కరించింది. ఆసియాకప్ మ్యాచ్ టాస్ సందర్భంగా భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో కరచాలనం చేయవద్దంటూ పాక్ సారథి సల్మాన్ ఆఘాకు పైక్రాఫ్ట్ (జింబాబ్వే) సూచించాడని ఐసీసీకు పీసీబీ ఫిర్యాదు చేసిన విషయం విదితమే. అయితే, పాక్ డిమాండ్‌ను తిరస్కరిస్తూ పీసీబీకి మెయిల్ పంపినట్టు ఐసీసీ వర్గాలు తెలిపాయి. బుధవారం పాక్, యూఏఈ మధ్య జరిగే మ్యాచ్‌కు కూడా పైక్రాఫ్ట్ మ్యాచ్ రెఫరీగా వ్యవహరించాల్సి ఉంది. అయితే, పైక్రాఫ్ట్‌ను తప్పించడానికి ఐసీసీ విముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో తమ మ్యాచ్‌లకు అతడిని దూరంగా ఉంచాలని పీసీబీ కోరే అవకాశం ఉంది. మధ్యే మార్గంగా రిచీ రిచర్డ్సన్ (వెస్టిండీస)ను రెఫరీగా నియమించాలని సూచించనున్నట్టు సమాచారం. ఆదివారం పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో గెలిచిన తర్వాత భారత ఆటగాళ్లు ప్రత్యర్థులతో హ్యాండ్ షేక్ చేయకుండా రావడం చర్చనీయాంశమైంది. పహల్గాం బాధితులకు సంఘీభావంగానే తాము ఇలా చేసినట్టు సూర్యకుమార్ చెప్పాడు.రెఫరీ పైక్రాఫ్ట్‌ను తొలగించకపోతే టోర్నీని బహిష్కరిస్తామని ఒకానొక సమయంలో పాక్ బీరాలు పలికింది. అయితే, అది సాధ్యమయ్యే పని కాదని పాక్ బోర్డు వర్గాలు చెప్పాయి. టోర్నీని బహిష్కరిస్తే ఐసీసీ తమపై భారీగా జరిమానాలు విధించే అవకాశం ఉ ందని తెలిపాయి. ప్రస్తుత పరిస్థితుల్లో అంత భారం పీసీబీ భరించలేదని వెల్లడించాయి. ఒకవేళ పాక్ జట్టు టోర్నీని బాయ్‌కాట్ చేస్తే టోర్నీ ఆదాయంలో 15 శాతం రెవెన్యూ.. అంటే సుమారు రూ. 106 నుంచి 141 కోట్ల మేర ఆదాయాన్ని కూడా పీసీబీ నష్టపోనుంది.

## భారత పతక ఆశలు మోస్తున్న స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా



టోక్యో: భారత పతక ఆశలు మోస్తున్న స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా వరల్డ్ చాంపియన్‌షిపలో డిఫెండింగ్ చాంప్‌గా బరిలోకి దిగుతున్నాడు. బు?ధవారం క్వాలిఫయింగ్ రౌండ్ జరగనుంది. ఒలింపిక్ చాంప్ అర్షద్ నదీమ్, డైమండ్ లీగ్ విజేత జూలియన్ వెబర్, గ్రెనెడా స్టార్ అండర్సన్ పీటర్స్ తదితరుల నుంచి చోప్రాకు గట్టిపోటీ ఎదురుకానుంది. గ్రూప్–ఎలో చోప్రా, గ్రూప్–బిలో నదీమ్ ఉన్నారు. ఫైనల్ చేరితేనే వీరిద్దరూ ముఖాముఖిగా తలపడే అవకాశం ఉ ంది. ఫైనల్ గురువారం జరగనుంది. సచిన్ యాదవ్, రోహిత్ యాదవ్, యశ్‌వీర్ సింగ్ కూడా సత్తాచాటాలనుకొంటున్నారు. ఒకవేళ చోప్రా స్వర్ణం సాధిస్తే చెక్ లెజెండ్ జన్ జలెంజీ, అండర్సన్ పీటర్స్ తర్వాత టైటిల్‌ను నిలబెట్టుకొన్న మూడో అథ్లెట్‌గా రికార్డుకెక్కుతాడు.

టైటిళ్లు నిలబెట్టుకొన్న ఇథన్, ఫెయిత్: హ్యామర్ త్రోలో ఇథన్ కాట్జ్‌బర్గ్ (కెనడా), 1500 మీటర్లలో ఫెయిత్ కిప్‌యిగాన్ (కెన్యా) టైటిళ్లను నిలబెట్టుకొన్నారు. పురుషుల హ్యామర్ త్రో ఫైనల్లో ఇథన్ 84.70 మీటర్ల త్రోతో స్వర్ణంతోపాటు గేమ్స్ రికార్డును నెలకొల్పాడు. మహిళల 1500 మీ. ఫైనల్లో ఫెయిత్ 3 నిమిషాల 52.15 సెకన్ల టైమింగ్‌తో స్వర్ణం నెగ్గింది.

టాప్–6లో సర్వేష్

హైజంపర్ సర్వేష్ అనిల్ కుషారే పతకం నెగ్గకపోయినా.. వరల్డ్ చాంపియన్‌షిప ఫైనల్లో టాప్ సిక్స్‌లో నిలిచిన నాలుగో భారత అథ్లెట్‌గా ఘనతను అందుకొన్నాడు. ఫైనల్లో 2.28 మీటర్ల ఎత్తు దూకిన సర్వేష్ ఓవరాల్‌గా ఆరో స్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో తన వ్యక్తిగత బెస్ట్ (2.27 మీటర్లు)ను అధిగమించాడు. హమీష్ (న్యూజిలాండ్– 2.36 మీ.) స్వర్ణం నెగ్గాడు.

## భారత్‌తో టెస్టులకు విండీస్ జట్టు ఇదే



న్యూఢిల్లీ: రెండు టెస్టుల సిరీస్ కోసం వచ్చేనెలలో భారత పర్యటనకు రానున్న వెస్టిండీస్ టెస్టు జట్టును ప్రకటించారు. అక్టోబరు 2 నుంచి 6 వరకు అహ్మదాబాద్‌లో తొలి టెస్టు, ఢిల్లీ వేదికగా 10 నుంచి 14 వరకు రెండో టెస్టు జరగనుంది. ఈ సిరీస్ కోసం మంగళవారం ప్రకటించిన 15 మందితో కూడిన విండీస్ జట్టులో సీనియర్ ఆటగాడు, మాజీ కెప్టెన్ బ్రాత్‌వైట్‌కు చోటు దక్కలేదు. ఎడమచేతి వాటం స్పిన్నర్ ఖారీ పియరీ తొలిసారి జట్టుకు ఎంపికవగా.. టాగెనరైన్ చందర్‌పాల్, అలిక్ అథనాజ్‌లను మళ్లీ జట్టులోకొచ్చారు. రోస్టన్ చేజ్ జట్టు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు.%విండీస్ జట్టు: రోస్టన్ చేజ్ (కెప్టెన్), జోమెల్ వారికన్ (వికెట్ కీపర్), కెవ్లాన్ ఆండర్సన్, అలిక్ అథనాజ్, జాన్ క్యాంప్‌బెల్, టాగెనరైన్ చందర్‌పాల్, జస్టిన్ గ్రీవ్స్, షాయ్ హోప్ (వికెట్ కీపర్), టెవిన్ ఇమ్లాచ్, అల్జారీ జోసెఫ్, షమార్ జోసెఫ్, బ్రాండన్ కింగ్, ఆండర్సన్ ఫిలిప్, ఖారీ పియరీ, జేడన్ సీల్స్.

## బీసీసీఐకి జాక్‌పాట్ రూ.579 కోట్లతో ఒప్పందం

న్యూఢిల్లీ: ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ధనిక బోర్డుగా విరాజిల్లుతున్న బీసీసీఐ ఖజానా మరింత బరువెక్కనుంది. భారత క్రికెట్ జట్టు నూతన ప్రధాన స్పాన్సర్‌గా అపోలో టైర్స్ ఏకంగా రూ.579 కోట్ల కళ్లుచెదిరే మొత్తంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ డీల్ రెండున్నరేళ్ల పాటు కొనసాగి 2028, మార్చిలో ముగుస్తుంది. ఇక నుంచి పురుషుల, మహిళల జట్లకు సంబంధించిన మూడు ఫార్మాట్ల జెర్సీలపై కంపెనీ లోగో ఉంటుంది. గతంలో జెర్సీ స్పాన్సర్‌గా కొనసాగిన డ్రీమ్ 11 రూ.358 కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది. అయితే కేంద్రం తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ చట్టం కారణంగా ఏడాది ముందుగానే ఆ కంపెనీ వైదొలగాల్సివచ్చింది. ప్రస్తుతం ఆసియాకప్‌లో తలపడుతున్న భారత జట్టు ఎలాంటి లోగో లేకుండానే ఆడుతోంది. ఈ నేపథ్యంలో బోర్డు కొత్త స్పాన్సర్ కోసం బిడ్లు ఆహ్వానించింది. అటు అపోలో టైర్స్‌కు కాన్వా రూ.544 కోట్లతో, జేకే సిమెంట్స్ రూ.477 కోట్లతో గట్టి పోటీనే ఇచ్చాయి. కానీ ఈ రెండు కంపెనీల కంటే చాలా ఎక్కువ మొత్తమే కోట్ చేయడంతో అపోలో టైర్స్ విజేతగా నిలిచింది.

## వన్డే ర్యాంకుల్లో మంధాన నెం 1



దుబాయ్ భారత స్టార్ క్రికెటర్ స్మృతీ మంధాన వన్డేల్లో నెంబర్‌వన్ బ్యాటర్‌గా నిలిచింది. మంగళవారం ప్రకటించిన ర్యాంకింగ్స్ బ్యాటర్ల జాబితాలో మంధాన ఓ స్థానం ఎగబాకి టాప్ ర్యాంక్‌కు చేరింది. నాట్ షివర్ బ్రంట్ (ఇంగ్లండ్) రెండో ర్యాంక్‌కు పడిపోయింది. భారత బౌలర్లలో స్నేహ్ రాణా ఐదు స్థానాలు మెరుగై 13వ ర్యాంక్‌కు చేరింది. స్పిన్నర్ సోఫీ ఎకెల్‌స్టోన్ (ఇంగ్లండ్) నెంబర్‌వన్ బౌలర్‌గా కొనసాగుతోంది.

## స్పీడ్ స్కేటింగ్‌లో ఆనంద్ స్వర్ణ చరిత్ర



న్యూఢిల్లీ: భారత స్కేటర్ ఆనంద్ కుమార్ వేల్‌కుమార్ చరిత్ర సృష్టించాడు. చైనాలో జరుగుతున్న స్పీడ్ స్కేటింగ్ వరల్డ్ చాంపియన్‌షిప్సలో దేశానికి తొలి స్వర్ణం అందించాడు. తమిళనాడుకు చెందిన 22 ఏళ్ల ఆనంద్ సీనియర్ పురుషుల 1000 మీటర్ల స్ప్రింట్‌లో ఒక నిమిషం 24.924 సెకన్ల టైమింగ్‌తో టాప్‌లో నిలిచాడు. ఆనంద్.. రెండ్రోజుల క్రితం ఇదే టోర్నీ 500 మీటర్ల స్ప్రింట్‌లో కాంస్య పతకం సాధించాడు. దేశానికి మొదటి బంగారు పతకం అందించిన ఆనంద్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. నీ విజయం ఎంతో మంది యువకులకు స్ఫూర్తిదాయకమన్నారు.

## బంగ్లా నిలిచింది అఫ్ఘాన్‌పై విజయం



అబుధాబి: ఆసియా కప్ రేసులో నిలవాలంటే కచ్చితంగా గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ గట్టెక్కింది. గ్రూప్ 'బి'లో భాగంగా మంగళవారం అఫ్ఘానిస్థాన్‌తో ఉత్కంఠగా సాగిన పోరులో 8 పరుగుల తేడాతో నెగ్గింది. ముందుగా బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 154 పరుగులు చేసింది. ఓపెనర్లు తన్‌జీద్ హసన్ (52), సైఫ్ హసన్ (30) రాణించారు. ఈ జోడీ తొలి వికెట్‌కు 63 పరుగులు జోడించింది. ఛేదనలో అఫ్ఘాన్ 20 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. గుర్బాజ్ (35), ఒమర్జాయ్ (30), రషీద్ (20) మాత్రమే రాణించారు. ముస్తాఫిజుర్‌కు మూడు.. నసూమ్, రిషాద్, టస్కిన్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నసూమ్ నిలిచాడు. ఈ గెలుపుతో ప్రస్తుతం నాలుగు పాయింట్లతో ఉన్న బంగ్లా.. గురువారం శ్రీలంకతో జరిగే మ్యాచ్‌లో అఫ్ఘాన్ జట్టు ఓడిపోతే సూపర్–4కు వెళుతుంది.సంక్షిప్త స్కోర్లు: బంగ్లాదేశ్: 20 ఓవర్లలో 154/5 (తన్‌జీద్ 52, సైఫ్ 30బీ నూర్ 2/23, రషీద్ 2/26). అఫ్ఘానిస్థాన్: 20 ఓవర్లలో 146 ఆలౌట్ (గుర్బాజ్ 35, ఒమర్జాయ్ 30బీ ముస్తాఫిజుర్ 3/28, నసూమ్ 2/11, రిషాద్ 2/18, టస్కిన్ 2/34).

## మెట్లెక్కుతుంటే ఆయాసం వస్తోంది



టోక్యో: దశాబ్దంపాటు ట్రాక్ అండ్ ఫీల్డ్ ఏలిన జమైకా స్ప్రింట్ కింగ్ ఉసేన్ బోల్ట్ (39) రిటైర్మెంట్ తర్వాత అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నట్టు చెప్పాడు. ఒకప్పుడు భూమిపై వేగవంతమైన అథ్లెట్‌గా గుర్తింపు దక్కించుకొన్న బోల్ట్.. ఇప్పుడు మెట్లెక్కడానికి కూడా ఆయాసపడుతున్నట్టు తెలిపాడు. వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్సకు అతిథిగా హాజరైన బోల్ట్ తన రోజువారీ జీవనశైలి గురించి మీడియాతో ఆసక్తికర విషయాలు పంచుకొన్నాడు. 'పిల్లలు స్కూల్‌కు వెళ్లే సమయానికి నిద్రలేస్తా. పిల్లలు స్కూలు నుంచి తిరిగి వచ్చేదాకా వెబ్‌సిరీసలు చూస్తూ గడిపేస్తా. జిమ్‌కు కొంతకాలం దూరంగా ఉన్నా.

# బిజినెస్



## సెన్సెక్స్, నిఫ్టీ కొత్త రికార్డులు.. స్టాక్ మార్కెట్ చరిత్రలో మరో రికార్డ్

భారత స్టాక్ మార్కెట్ ఈరోజు మంచి జోష్‌లో ఉంది. సెన్సెక్స్, నిఫ్టీ రెండూ వరుసగా రెండో రోజు సరికొత్త రికార్డులకు చేరాయి. సెప్టెంబర్ 17న ఇండియా-యూఎస్ ట్రేడ్ టాక్స్ నుంచి వచ్చిన సానుకూల సంకేతాలతో ఇన్వెస్టర్లు మళ్లీ షేర్ల కొనుగోళ్లలో మునిగిపోయారు. ఈ ఉత్సాహంలో నిఫ్టీ మొదటిసారి జూలై 11 తర్వాత 25,300 మార్క్‌ని అధిగమించింది. ఇప్పుడు అందరి దృష్టి యూఎస్ ఫెడరల్ రిజర్వ్ పాలసీ రిజల్ట్‌పై ఉంది. ఈ రాత్రి వచ్చే ఫెడ్ నిర్ణయంలో 25 బేసిస్ పాయింట్ల రేట్ కట్ ఉంటుందని మార్కెట్ ఆశిస్తోంది. ఈ క్రమంలో ఉదయం 10.30 గంటల సమయంలో సెన్సెక్స్ 253.74 పాయింట్లు (0.31%) పెరిగి 82,634.43 స్థాయికి చేరుకోగా, నిఫ్టీ 83 పాయింట్లు (0.31%) పుంజుకుని 25,322.10కి చేరింది. ప్రస్తుతం మార్కెట్ సెంటిమెంట్ పాజిటివ్ ధోరణిలో ఉంది. ఈ క్రమంలో 2,298 షేర్లు పాజిటివ్ ట్రెండులో ఉండగా, 759 షేర్లు కిందకి, 156 షేర్లు స్థిరంగా ఉన్నాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లు కూడా ఈ జోష్‌లో భాగమయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్‌లు 0.3% వరకు పెరిగాయి. ఇండియా %ఎ×శ%, అంటే వోలటిలిటీ గేజ్, కొంచెం పెరిగినా పెద్దగా భయపడాల్సిన పరిస్థితి లేదని నిపుణులు చెబుతున్నారు. ఆటో స్టాక్స్ మాత్రం ఈ ర్యాలీలో సూపర్‌స్టార్లలా మెరిశాయి. మునుపటి సెషన్స్‌లోనూ వీటి జోరు కొనసాగింది. ఇక ఐటీ స్టాక్స్ కూడా ఫెడ్ పాలసీకి ముందు మంచి ట్రాక్షన్ సంపాదించాయి. యూఎస్‌లో రేట్ కట్ సైకిల్ వస్తే, గ్లోబల్ గ్రోత్‌కి తోడ్పడుతుంది కాబట్టి భారత ఐటీ




సర్వీసెస్ కంపెనీలు లాభపడతాయని అనలిస్ట్‌లు చెబుతున్నారు. మార్కెట్ ట్రెండ్ ఇంకా పాజిటివ్‌గానే ఉందని, నిఫ్టీ 25,100, సెన్సెక్స్ 82,000 కంటే పైన ఉంటే ఈ జోష్ కొనసాగుతుందని కోటక్ సెక్యూరిటీస్‌లో ఈక్విటీ రీసెర్చ్ హెడ్ శ్రీకాంత్ చౌహాన్ అన్నారు. రాబోయే రోజుల్లో నిఫ్టీ 25,400, సెన్సెక్స్ 82,800 లేదా 25,500/83,100 స్థాయిలకు కూడా చేరొచ్చని అంచనా వేశారు. కానీ, ఒకవేళ 25,100/82,000 కంటే కిందకి జారితే, సెంటిమెంట్ నెగటివ్ అవుతుందన్నారు. నోట్: స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు చేయాలని ఆంధ్రజ్యోతి సూచించదు. సమాచారం మాత్రమే అందిస్తుంది.

## పైపైకి బంగారం, వెండి ధరలు..ప్రధాన నగరాల్లో ఎలా ఉన్నాయంటే




%బంగారం, వెండి కొనాలని చూస్తున్నవారికి మరోసారి షాక్. పసిడి ధరలు మళ్లీ పెరిగి, రికార్డు స్థాయికి చేరాయి గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సెప్టెంబర్ 17న ఉదయం 6:15 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,11,194కి చేరింది. 22 క్యారెట్ 10 గ్రాములకు రేటు రూ.1,02,610కి చేరుకుంది. నిన్నటి ధరలతో పోల్చితే, ఇది స్వల్పంగా పెరిగింది. మరోవైపు, హైదరాబాద్, కేరళలో కిలో వెండి ధర రూ.1,44,100కి చేరింది. ఇది నిన్నటితో పోల్చితే రూ.100 పెరిగింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాములకు రూ.1,11,194, 22 క్యారెట్‌కు రూ.1,02,610. ముంబైలో 24 క్యారెట్ 10 గ్రాములకు రూ.1,11,194, 22 క్యారెట్‌కు రూ.1,02,610. ఢిల్లీలో 24 క్యారెట్ రేటు రూ.1,12,090, 22 క్యారెట్‌కు రూ.1,02,760. చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాములకు రూ.1,12,160, 22 క్యారెట్‌కు రూ.1,02,810. కోల్‌కతాలో 24 క్యారెట్ రూ.1,11,940, 22 క్యారెట్ రూ.1,02,610. బెంగళూరులో 24 క్యారెట్ 10 గ్రాములకు రూ.1,11,940, 22 క్యారెట్‌కు రూ.1,02,610. ఈ ధరలు స్థానిక పన్నులు, రవాణా ఖర్చుల మీద ఆధారపడి స్వల్పంగా మారుతుంటాయి.

వెండి రేట్లు ఇలా..

వెండి ధరలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. హైదరాబాద్, విజయవాడ, కేరళ, చెన్నైలో కిలో వెండి రూ.1,44,100కి చేరింది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, పూణేలో రూ.1,34,100గా ఉంది. పెరుగుతున్న ధరల నేపథ్యంలో కొనుగోలు దారులు ఇంకా పెరుగుతుందా? కొనేద్దామా వద్దా? అని చర్చించుకుంటున్నారు. అయితే పండుగల వేళ డిమాండ్ ఎక్కువ ఉంటుంది కాబట్టి ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

## భారత్ అమెరికా వాణిజ్య చర్చలు సానుకూలం..త్వరలో ఒప్పందం




భారత్, అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు బలోపేతం కావడానికి మరో అడుగు ముందుకు పడింది. నిన్న ఢిల్లీలో ఇరు దేశాల మధ్య జరిగిన వాణిజ్య చర్చలు సానుకూల దిశగా సాగాయని, రెండు దేశాలు త్వరలో ఒక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు కృషి చేస్తున్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ చర్చలు రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత బలపరచడానికి ఒక కీలకమైన అవకాశంగా భావిస్తున్నారు. సెప్టెంబర్ 16, 2025న, అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం నుంచి చీఫ్ నెగోషియేటర్ బ్రెండన్ లించ్ నేతృత్వంలోని బృందం ఢిల్లీకి వచ్చింది. భారత వాణిజ్య మంత్రిత్వ శాఖలోని స్పెషల్ సెక్రటరీ రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని అధికారులతో వారు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం గురించి వివిధ అంశాలపై చర్చించారు. రెండు దేశాలు ఈ చర్చలను సానుకూలంగా, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్వహించాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. రెండు దేశాలకు ప్రయోజనం కలిగే విధంగా త్వరలోనే ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు కృషి చేస్తామని స్పష్టం చేసింది.

ఆలస్యమైన చర్చలు మళ్లీ ప్రారంభం

గతంలో ఆగస్టు 25 నుంచి 29 వరకు జరగాల్సిన వాణిజ్య చర్చలు కొన్ని కారణాల వల్ల వాయిదా పడ్డాయి. అమెరికా భారతదేశ వ్యవసాయ, డైరీ మార్కెట్‌లను తెరవాలని ఒత్తిడి చేయడం, భారత్ దానిని వ్యతిరేకించడం వంటి అంశాలు ఈ ఆలస్యానికి కారణమయ్యాయి. అయితే, సెప్టెంబర్ 16న ఈ చర్చలు మళ్లీ ప్రారంభమయ్యాయి. బ్రెండన్ లించ్, రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని ఈ సమావేశం రెండు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన దశగా భావించవచ్చు.

వాణిజ్య ఒప్పందం ప్రాముఖ్యత

భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం రెండు దేశాల ఆర్థిక వృద్ధికి కీలకం. ఈ ఒప్పందం ద్వారా రెండు దేశాల మధ్య వస్తువులు, సేవలు, పెట్టుబడులు సులభతరం కానున్నాయి. భారతదేశం అమెరికాకు ఎగుమతి చేసే వస్తువులలో టెక్స్‌టైల్స్, ఫార్మాస్యూటికల్స్, ఆభరణాలు, రసాయనాలు, ఇంజనీరింగ్ ఉత్పత్తులు ప్రధానమైనవి. దీంతోపాటు అమెరికా నుంచి భారత్ యంత్రాలు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, విమాన ఉపకరణాలను దిగుమతి చేస్తుంది.

ఇటీవల సవాళ్లు

గత నెలలో, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత ఎగుమతులపై 25% అదనపు సుంకాన్ని విధించారు. దీంతో మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో భారతదేశ వైఖరిపై అమెరికా ఒత్తిడి చేయడం ఈ నిర్ణయానికి కారణమని చెబుతున్నారు. ఈ సుంకం వల్ల భారత ఎగుమతులపై ప్రభావం పడింది. వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, ఆగస్టులో భారతదేశం నుంచి అమెరికాకు ఎగుమతులు 8.01 బిలియన్ డాలర్ల నుంచి 6.86 బిలియన్ డాలర్లకు తగ్గాయి.

## మేఘాకు మరో భారీ ఆర్డర్




న్యూఢిల్లీ: హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) మరో భారీ ప్రాజెక్టను చేజిక్కించుకుంది. కర్ణాటకలోని పాదూరు వద్ద 25 లక్షల టన్నుల వ్యూహాత్మక ముడి చమురు నిల్వల కేంద్రాన్ని ఏర్పాటు చేసే కాంట్రాక్టు దక్కించుకున్నట్టు ఎకనామిక్ టైమ్స్ పత్రిక తెలిపింది. ఈ కాంట్రాక్ట్ విలువ రూ.5,700 కోట్లు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎంఈఐఎల్ త్వరలోనే ప్రభుత్వ రంగంలోని ఇండియన్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్స్ లిమిటెడ్ (ఐఎస్‌పీఆర్ఎల్)తో ఒప్పం దం చేసుకోనుందని సమాచారం. ఎంఈఐఎల్‌తో పాటు మరో రెండు కంపెనీలు కూడా ఈ ప్రాజెక్టు కోసం పోటీపడ్డాయి. అయితే మేఘా ఇంజనీరింగ్ కోట్ చేసిన ధర తక్కువగా ఉండటంతో ఐఎస్‌పీఆర్ఎల్.. ఈ ప్రాజెక్టును ఎంఈఐఎల్‌కే కట్టబెట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఐఎస్‌పీఆర్ఎల్ ఈ తరహా ప్రాజెక్టు నిర్మాణాన్ని ఒక ప్రైవేట్ కంపెనీకి అప్పగించడం ఇదే మొదటిసారి. ఐఎస్‌పీఆర్ఎల్ ఇప్పటికే విశాఖపట్నం, మంగళూరు, పాదూరు వద్ద మూడు వ్యూహాత్మక ముడి చమురు నిల్వల కేంద్రాలను నిర్వహిస్తోంది. పాదూరు రెండో దశ విస్తరణ ప్రాజెక్టను మేఘా ఇంజనీరింగ్‌కు అప్పగించబోతోంది. ఈ విస్తరణతో దేశ వ్యూహాత్మక చమురు నిల్వల సామర్థ్యం 53.3 లక్షల టన్నులకు చేరనుంది. ఈ నిల్వలు అత్యవసర పరిస్థితుల్లో ఎనిమిది నుంచి తొమ్మిది రోజుల అవసరాలకు సరిపోతాయి.

## బులియన్ మార్కెట్లో రికార్డుల మోత

న్యూఢిల్లీ: బులియన్ మార్కెట్ పరుగెడుతోంది. బంగారం, వెండి ధరలు రోజుకో రికార్డు సృష్టిస్తున్నాయి. మంగళవారం ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి (24 కేరట్స్) బంగారం ధర రూ.1,800 పెరిగి రూ.1,15,100కు చేరి సరికొత్త రికార్డు సృష్టించింది. కిలో వెండి ధర రూ.570 లాభంతో రూ.1,32,870కు చేరి సరికొత్త రికార్డు నమోదు చేసింది. ర్యాలీ ఇలానే కొనసాగితే దేశీయ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి పసిడి ధర త్వరలోనే రూ,1.34 లక్షలకు చేరుతుందనే అంచనాలు వినిపిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లోనూ మంగళవారం సరికొత్త రికార్డులు నమోదయ్యాయి. ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం 3,698.86




డాలర్లకు చేరి సరికొత్త రికార్డు సృష్టించింది. ఔన్స్ వెండి ధరా 42.85 డాలర్లకు చేరువైంది. వెండి ధర ఈ స్థాయికి చేరడం ఇదే మొదిసారి. ఫ్యూచర్స్ మార్కెట్లోనూ బంగారం, వెండి ధరలు మంగళవారం రికార్డు స్థాయిని తాకాయి. డిసెంబరులో డెలివరీ ఇచ్చే ఔన్స్ పసిడి ధర మంగళవారం అంతర్జాతీయ మార్కెట్లో రికార్డు స్థాయిలో 3,736.97 డాలర్ల వద్ద ట్రేడైంది. దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్లోనూ ఇదే పరిస్థితి. ఎంసీఎక్స్‌లో వచ్చే నెల డెలివరీ ఇచ్చే 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.384 లాభంతో రూ.1,10,563కి చేరింది. ఇది సరికొత్త రికార్డు స్థాయి. డిసెంబరులో డెలివరీ ఇచ్చే 10 గ్రాముల పసిడి ధర రూ.418 లాభంతో రూ.1,11,665 రికార్డు స్థాయిని తాకింది. ర్యాలీకి కారణాలు అమెరికా ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే అంచనాలు డాలర్‌తో క్షీణిస్తున్న రూపాయి మారకం రేటు పెద్దఎత్తున పసిడి కొంటున్న కేంద్ర బ్యాంకులు ప్రధాన కరెన్సీలతో క్షీణిస్తున్న అమెరికా డాలర్ మారకం రేటు ప్రభుత్వ రుణ పత్రాలపై కంటే పసిడిపై అధిక రాబడులు క్లిష్ట సమయాల్లోనూ సురక్షిత పెట్టుబడిగా పసిడికి

## గేమ్స్‌క్రాఫ్ట్‌కు సీఎఫ్ఓ టోపీ




న్యూఢిల్లీ: కంపెనీలకు ఆయా కంపెనీల ఉన్నతాధికారులే టోపీ పెడుతున్నారు. తాజాగా బెంగళూరు కేంద్రంగా పనిచేసే రియల్ మనీ గేమ్స్ కంపెనీ గేమ్స్‌క్రాఫ్ట్ టెక్నాలజీస్ వీరి బారిన పడింది. సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ఓ) రమేశ్ ప్రభు.. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ అండ్ ఓ) ట్రేడింగ్ కోసం కంపెనీకి చెందిన రూ.250 కోట్లను దారి మళ్లించినట్టు గేమ్స్‌క్రాఫ్ట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రమేశ్ ప్రభునే స్వయంగా ఈ ఏడాది మార్చి 5న స్వయంగా కంపెనీకి పంపిన ఒక ఈ-మెయిల్‌లో ఈ విషయం ఒప్పుకున్నట్టు కంపెనీ తెలిపింది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006